


RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 165 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శుక్రవారం 24 అక్టోబర్ 2025 | వెల : 4/-



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326


# స్థానిక ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధన రద్దు



- తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం..
- ఇద్దరి కన్నా ఎక్కువ పిల్లలున్నా స్థానిక ఎన్నికల్లో పోటీకి అర్హులే!
- పంచాయతీరాజ్ చట్టంలో కీలక సవరణ దిశగా రేవంత్ సర్కారు
- ఆర్డినెన్స్ ద్వారా చట్ట సవరణకు ఆమోదం
- త్వరలో అమలులోకి రానున్న కొత్త విధానం

హైదరాబాద్

స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు తెలంగాణ ప్రభుత్వం భారీ ఊరట కల్పించింది. ఇద్దరి కన్నా ఎక్కువ పిల్లలు ఉన్నవారు ఎన్నికల్లో పోటీకి అనర్హులు అనే నిబంధనను రద్దు చేయాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన గురువారం జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఈ మేరకు ఆమోదముద్ర వేశారు. ప్రస్తుతం అమల్లో ఉన్న ఈ నిబంధన వల్ల ఇద్దరి కన్నా ఎక్కువ సంతానం ఉన్న అనేక మంది ఆశావహులు స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే అవకాశాన్ని కోల్పోతున్నారు. ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం, ఈ నిబంధనను తొలగించాలని తీర్మానించింది. ఈ నిర్ణయాన్ని వేగంగా అమలులోకి తెచ్చేందుకు ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేయనుంది. ఈ ఆర్డినెన్స్ ద్వారా తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం-2018తో పాటు, మున్సిపల్ చట్టాల్లోనూ అవసరమైన - మిగతా3లో



## కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడించండి

- జూబ్లీహిల్స్‌లో భారీ మెజార్టీ కోసం గట్టి ప్రయత్నం చేయాలి
- నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ దోపిడీ పాలనతో ఇప్పటికే రాష్ట్రం గుల్ల గుల్ల అయ్యింది
- ఇక జూబ్లీహిల్స్‌లో తన అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ ఓ రౌడీషీటర్‌ను నిలబెట్టి హైదరాబాద్ ప్రజల విజ్ఞతకు కఠిన పరీక్ష పెట్టింది
- కాంగ్రెస్ పార్టీ ఒక రౌడీ షీటర్‌కు టికెట్ ఇచ్చింది.. చిత్తుగా ఓడించండి
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కీలక వ్యాఖ్యలు
- హైదరాబాద్ ప్రజల విజ్ఞతకు ఈ ఎన్నిక ఒక పరీక్ష అని వ్యాఖ్య
- ఈ ఫలితం జీహెచ్ఎంసీ ఎన్నికలపై ప్రభావం చూపుతుందని జోస్యం

హైదరాబాద్

జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో అనివార్యమైన ఉప ఎన్నికలో మాగంటి సునీత గోపీనాథ్ గెలుపును జూబ్లీహిల్స్ ప్రజలు ఇప్పటికే ఖాయం చేశారని, పార్టీ నేతలు - మిగతా3లో



## డేంజర్ జోన్‌లో ఢిల్లీ ప్రజలు

- రోజుకి 9 సిగరెట్లు తాగినంత వాయు కాలుష్యం..
- క్లౌడ్ సీడింగ్ ద్వారా కృత్రిమ వర్షాలు కురిపించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు
- ఇది ఇలాగే కొనసాగితే ప్రజలు క్యాన్సర్ వ్యాధి బారిన పడే ప్రమాదం ఉందని వైద్యులు



## వికాసానికి, వినాశనానికి మధ్య పోరు

- తాను పట్నాలోనే పుట్టా.. బిహార్‌లోనే 20 ఏళ్లు గడిపా
- ఆర్జేడీ చీకటి యుగం గురించి తనకు తెలుసు
- యువతకు ఉపాధి కల్పిస్తా.. వలసలను అడ్డుకుంటా
- కేంద్ర మంత్రి నడ్డా



## బీహార్ 'గేమ్ ప్లాన్' లుకలుకలకు ఫుల్‌స్టాప్!

- మహాఘట్ బంధన్‌లో సీట్ల పంపకాలపై ఇప్పటికీ ఓ స్పష్టత కొరవడిన సంగతి తెలిసిందే
- లెక్క తేలకపోవడంతో ఎవరికివారే అభ్యర్థులను ప్రకటించుకుని నామినేషన్లు దాఖలు చేయించారు
- భాగస్వామ్య పార్టీల కీలక నేతలతో సమావేశమై సీటు పంపకాలపై నెలకొన్న సందిగ్ధాన్ని తొలగించినట్లు తెలుస్తోంది.



## 2030 నాటికి కల్పించేలా రోడ్ మ్యాప్

- లక్ష్యం రూ.లక్ష కోట్ల పెట్టుబడులు
- లైఫ్ సైన్సెస్‌లో 5 లక్షల మందికి ఉపాధి
- త్వరలోనే అందుబాటులోకి "కాంప్రహెన్సివ్ లైఫ్ సైన్సెస్ పాలసీ"
- "బయో-డిజిటల్" యుగానికి అనుగుణంగా రెడీ టూ వర్క్ ఫోర్స్
- తెలంగాణ అంటే భవిష్యత్తు... అవకాశాల ఖని
- "ఆస్‌బయోటెక్ 2025" సదస్సులో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

# ముఖ్యమంత్రికి... పదవీ గండం?



- కొన్ని మీడియాలు ఇటువంటి కథనాలు ప్రచురిస్తున్నాయి.
- రేవంత్ రెడ్డిపై కాంగ్రెస్ హైకమాండ్ ఆగ్రహంగా ఉందన్న ప్రచారం
- కానీ కాంగ్రెస్ వర్గాలు మాత్రం ఆ ప్రచారాన్ని కొట్టిపారేస్తున్నాయి
- రేవంత్ రెడ్డి అంటే గిట్టని కొందరు పనిగట్టుకుని ప్రచారం చేస్తున్నారని బాహాటంగానే చెబుతున్నారు

హైదరాబాద్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై కాంగ్రెస్ హైకమాండ్ ఆగ్రహంగా ఉందన్న ప్రచారం ఊపందుకుంది. కొన్ని మీడియాలు ఇటువంటి కథనాలు ప్రచురిస్తున్నాయి. కానీ కాంగ్రెస్ వర్గాలు మాత్రం ఆ ప్రచారాన్ని కొట్టిపారేస్తున్నాయి. రేవంత్ రెడ్డి అంటే గిట్టని కొందరు పనిగట్టుకుని ప్రచారం చేస్తున్నారని బాహాటంగానే చెబుతున్నారు. మల్లికార్జున ఖర్గే తనను పరామర్శించడానికి వెళ్లిన కాంగ్రెస్ నేతలతో ఈ వ్యాఖ్యలు చేసినట్లు కథనాలు వచ్చాయి. అయితే ఏఐసీసీ అధ్యక్షుడిగా ఇటువంటి వ్యాఖ్యలు పార్టీ నేతలు ముందు మల్లికార్జున ఖర్గే చే?స్తారా? అన్న అనుమానం లేకపోలేదు. ఎందుకంటే జాతీయ అధ్యక్షుడి హోదాలో ఉంటూ నేతలతో ముఖ్యమంత్రి పనితీరును తప్పుపట్టే విధంగా - మిగతా3లో

## గోవధ జరిగితే పోలీసుల ప్రవర్తన

- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్
- గోవధ చట్టాన్ని అమలు చేయడంలో పోలీసులు విఫలమైతే ఆ పని చేస్తున్న ప్రశాంత్ సింగ్‌పై పోలీసులే అభాండాలు మోపడం దుర్మార్గం
- కాంగ్రెస్ పాలనలో గూండాలు, రౌడీలకు కొమ్ముకాస్తున్నారు



హైదరాబాద్

గోవులను రక్షించిన ప్రశాంత్ సింగ్‌పై కాల్పులు జరిపిన ఎంఐఎం నేత ఇబ్రహీంకు రివాల్వర్ ఎలా వచ్చిందని ప్రభుత్వాన్ని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. గోవధ చట్టాన్ని అమలు చేయడంలో పోలీసులు విఫలమైతే ఆ పని చేస్తున్న ప్రశాంత్ సింగ్‌పై పోలీసులే అభాండాలు మోపడం దుర్మార్గమన్నారు. కాంగ్రెస్ పాలనలో గూండాలు, రౌడీలకు కొమ్ముకాస్తున్నారని మండిపడ్డారు. పోలీసులు చేయలేని పనిని భజరంగ్ దళ్ కార్యకర్తలు చేస్తే తప్పా? - మిగతా3లో



## ట్రంప్ నుంచి తప్పించుకునేందుకే సదస్సుకు మోదీ దూరం

- 'చాలా రోజులుగా ఈ సదస్సు గురించి ఊహాగానాలు వినిపిస్తూనే ఉన్నాయి
- మోదీ దీనికోసం కౌలాలంపూర్ వెళ్తారా? లేదా? అని. ఇప్పుడు వెళ్లడం లేదని తేలిపోయింది
- మోదీ ఈ సదస్సుకు వెళ్లకపోవడానికి కారణం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా అక్కడ ఉండటమే

## మలేసియాలో ట్రంప్ - మోదీ భేటీ లేనట్లే

- ఆసియాన్ సదస్సులో వర్చువల్‌గా పాల్గొననున్న ప్రధాని
- అక్టోబరు 26 నుంచి 28 వరకు జరగనున్న ఈ సదస్సుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరుకావడం లేదు
- ఈ సమ్మిట్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సహా అనేక దేశాల నాయకులు హాజరుకానున్నారు
- ప్రధాని మోదీ గైర్హాజరు నేపథ్యంలో ట్రంప్ - మోదీ భేటీ ఈసారి కూడా లేనట్లే



# డేంజర్ జోన్‌లో ఢిల్లీ ప్రజలు

**న్యూఢిల్లీ:** ఢిల్లీలో ప్రమాదకర స్థాయి వాయు కాలుష్యం కొనసాగుతోంది. దీపావళి తర్వాత రోజురోజుకీ గాలి నాణ్యత పడిపోతోంది. తాజాగా ఢిల్లీ ఆనంద్ విహార్ ప్రాంతంలో ప్రమాదకర స్థాయికి 429 పాయింట్లకు కాలుష్యం చేరింది. క్లౌడ్ సీడింగ్ ద్వారా కృత్రిమ వర్షాలు కురిపించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. ఇది ఇలాగే కొనసాగితే ప్రజలు క్యాన్సర్ వ్యాధి బారిన పడే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఇక, కాలుష్య కారక గాలి పీల్చడం వల్ల ఢిల్లీలో సగటున ప్రతి మనిషి రోజుకి 9 సిగరెట్లు తాగినట్లు అవుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. వారానికి 63 సిగరెట్లు, నెలకి 270 సిగరెట్లు తాగుతున్నట్లు వెల్లడించారు. ఇది ఇలాగే కొనసాగితే ప్రజలు క్యాన్సర్ వ్యాధి బారిన పడే ప్రమాదం ఉందని వైద్యులు తెలిపారు. గత మూడు రోజులుగా తారాస్థాయికి వాయు కాలుష్యం చేరి దేశ రాజధాని గ్యాస్ ఛాంబర్‌గా మారిపోయింది. గాలి పీల్చుకునేందుకు ఢిల్లీ వాసులు ఇబ్బందులు పడుతున్నారు. మాస్క్ తప్పనిసరిగా ధరించాలని, అనవసరంగా బయట తిరగవద్దని వైద్యుల సూచనలు చేశారు. ఎయిర్ ప్యూరిఫైయర్ తప్పనిసరిగా వినియోగించాలన్నారు. కాగా, దీపావళి, పంట వ్యర్థాలు కాల్చివేత వల్ల వాయు కాలుష్యం భారీగా పెరిగింది. ఇదిలా ఉండగా.. ఢిల్లీని చుట్టుముట్టిన వాయు కాలుష్యంపై బీజేపీ సమాధానం చెప్పాలని కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ ఎంపీ అభిషేక్ మనుసింఘ్వీ డిమాండ్ చేశారు. ఢిల్లీ వాసులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్న వాయు కాలుష్యం కారణంగా ప్రజలు పడే ఇబ్బందులు అంతాఇంతా కాదని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. " గత మూడ్రోజులుగా



దేశ రాజధానిలో గాలి మసిబారిపోయింది. దీనిని పీల్చిన ప్రజల ఊపిరితిత్తులు పొగచూరి నల్లగా మారుతున్నాయి. ఇంత జరుగుతున్నా ఢిల్లీలో బీజేపీ ప్రభుత్వ జవాబుదారీతనం వీసమెత్తయినా కంటికి కనిపించట్లేదు. పండగల వేళ బీజేపీ నేతలు చేసే జ్ఞానబోధనలు ఎవరికీ అక్కర్లేదు. ప్రజలు హాయిగా స్వచ్ఛమైన గాలి పీల్చగలిగేలా చేస్తామంటూ బాధ్యత తీసుకునే బాధ్యతాయుత ప్రభుత్వం కావాలి. ఢిల్లీ పొరుగు రాష్ట్రాలు కాలుష్యంతో అతలాకుతలమవుతున్నా బీజేపీ చర్యలు తీసుకోకపోవడం దారుణం" అని మనుసింఘ్వీ తన సామాజిక మాధ్యమ 'ఎక్స్' ఖాతాలో ఒక పోస్ట్ పెట్టారు. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి గణాంకాల ప్రకారం బుధవారం ఉదయం ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో వాయు నాణ్యత సూచీ(ఏక్యూఐ) 'చాలా అధ్వానం'గా నమోదైన నేపథ్యంలో మనుసింఘ్వీ స్పందించారు.

# మలేసియాలో ట్రంప్ - మోదీ భేటీ లేనట్లే..

మలేసియాలో ఈ నెల ఆసియాన్ సదస్సు జరగనున్న విషయం తెలిసిందే. కౌలాలంపూర్‌లో అక్టోబరు 26 నుంచి 28 వరకు జరగనున్న ఈ సదస్సుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరుకావడం లేదు. ఈ విషయాన్ని ప్రధాని స్వయంగా ప్రకటించారు. ఈ సమ్మిట్‌లో వర్చువల్‌గా పాల్గొన నున్నట్లు తెలిపారు. ఆసియాన్-భారత్ సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింతగా బలోపేతం చేయడానికి ఎదురుచూస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ఈ సదస్సు నేపథ్యంలో మలేషియాతోపాటూ కంబోడియాలో కూడా ప్రధాని పర్యటించాలని తొలుత భావించారు. అయితే, తాజాగా ఆయన ఈ సదస్సుకు వెళ్లకపోవడంతో.. కంబోడియా పర్యటన కూడా వాయిదా పడింది. ఈ సమ్మిట్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సహా అనేక దేశాల నాయకులు హాజరుకానున్నారు. ప్రధాని మోదీ గైర్హాజరు నేపథ్యంలో ట్రంప్ - మోదీ భేటీ ఈసారి కూడా లేనట్లే. ఈ ఆసియాన్‌లో మలేసియా, ఫిలిప్పీన్స్, సింగపూర్, థాయ్‌లాండ్, వియత్నాం, మయన్మార్ వంటి 10 దేశాలు సభ్యదేశాలుగా ఉన్నాయి. ఈ సమ్మిట్‌లో ప్రధాని మోదీకి బదులు విదేశాంగ మంత్రి జైశంకర్ ప్రాతినిధ్యం వహించనున్నట్లు తెలుస్తోంది.



## ట్రంప్ కొత్త వ్యూహం..
## అతిపెద్ద రష్యా చమురు సంస్థలపై అమెరికా ఆంక్షలు!

రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగించే విషయంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా తాజాగా రష్యాకు చెందిన రెండు అతిపెద్ద చమురు కంపెనీలైన రోస్‌నెఫ్ట్, లుకోయిల్ పై ఈ ఆంక్షలు విధించారు రష్యా అధ్యక్షుడు పుతిన్ ట్రంప్‌ల భేటీ వాయిదా పడిన నేపథ్యంలో ఈ ఘటన చోటుచేసుకుంది. యూఎస్ ట్రెజరీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫారిన్ అసెట్స్ కంట్రోల్ ఆఫీస్ ఓ ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించింది. ఉక్రెయిన్‌తో యుద్ధం ముగించడమే కాకుండా శాంతి ప్రక్రియపై రష్యాకు నిబద్ధత లేకపోవడం వల్లే ఈ ఆంక్షలు విధించినట్లు తెలిపింది. తమ నిర్ణయం ఆ దేశ చమురు రంగంపై ఒత్తిడి పెంచుతుందని, దీనివల్ల రష్యా ఆర్థికవ్యవస్థపై కూడా ప్రభావం పడుతుందని వ్యాఖ్యానించింది. శాశ్వత శాంతి పూర్తిగా రష్యా చర్చలు జరపడానికి రావడంపై ఆధారపడి ఉందని వెల్లడించింది. ట్రంప్ మాట్లాడుతూ.. ఇవి అపారమైన ఆంక్షలన్నారు. అయితే, ఇవి ఎక్కువకాలం ఉండవని, ఈలోపు యుద్ధ సమస్య పరిష్కారమవుతుందని వ్యాఖ్యానించారు. ఈ చర్యకు ఇదే సరైన సమయం అని తాను భావిస్తున్నట్లు కూడా తెలిపారు. ఈ ఆంక్షలతో యుద్ధం కారణంగా జరుగుతున్న హత్యలను ఆపడంతో పాటు తక్షణ కాల్పుల విరమణకు సమయం ఆసన్నమైందని ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెసెంట్ పేర్కొన్నారు. అమెరికా మిత్ర దేశాలు తమతో కలవాలని, ఆంక్షలకు కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. ట్రెజరీ ప్రకారం.. ఈ చర్య రష్యా తన సైనిక కార్యకలాపాలకు నిధులు సమకూర్చే సామర్థ్యం తగ్గుతుంది. దీంతో పాటు దాని




చమురు ఆధారిత ఆర్థిక వ్యవస్థ బలహీన పడుతుంది. ఇక, ఈయూ కూడా రష్యాపై ఒత్తిడి తెచ్చేందుకు గాను 19 ఆంక్షల ప్యాకేజీకి ఆమోదం తెలిపింది. రష్యా ఎల్ఎన్‌జీపై నిషేధం విధించడం కూడా ఇందులో ఉంది.

ఇదిలాఉండగా.. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేసే విషయంపై ట్రంప్ మరోసారి మాట్లాడారు. ఈ ఏడాది చివరి నాటికి భారత్ రష్యా నుంచి చమురు దిగుమతులను భారీగా తగ్గిస్తుందన్నారు. తగ్గింపు క్రమంగా ఉంటుందని, ఇది మంచి చర్య అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ మేరకు భారత్ నుంచి తనకు హామీ వచ్చిందని కూడా తెలిపారు. ఈ విషయంపై ట్రంప్ గత కొన్ని రోజులుగా సొంత ప్రకటనలు చేస్తూ వస్తుండగా.. భారత్ వాటిని ఖండిస్తుంది. అయినా, అగ్రరాజ్యం అధ్యక్షుడు మళ్లీ మళ్లీ ఇలాంటి ప్రకటనలే చేయడం గమనార్హం.

# హైదరాబాదీని రక్షించే ప్రయత్నాల్లో కేంద్రం

ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాల కోసం రష్యా వెళ్లిన భారతీయులు.. బలవంతంగా సైన్యంలో చేరి ఉక్రెయిన్ యుద్ధంలో పాల్గొంటున్న సంగతి తెలిసిందే. అలా హైదరాబాద్ (తెలంగాణ)కు చెందిన ఓ వ్యక్తి చిక్కుకుపోగా.. అతన్ని రక్షించాలంటూ భాదిత కుటుంబం కేంద్రాన్ని ఆశ్రయించింది. దీంతో కేంద్రం ప్రయత్నాలు ముమ్మరం చేసింది. హైదరాబాద్‌కు చెందిన మహమ్మద్ అహ్మద్(37) ఈ ఏడాది ఏప్రిల్‌లో రష్యాకు వెళ్లాడు. ఓ నిర్మాణ సంస్థలో భాగంగా పని ఉందంటూ ఏజెంట్ నమ్మబలికి అతన్ని అక్కడికి పంపించాడు. అయితే నెలపాటు అహ్మద్ ఏపని లేకుండా ఖాళీగా ఉన్నాడు. అడిగితే.. రేపో మాపో పని చెబుతామంటూ నిర్వాహకులు చెప్పసాగారు. ఈలోపు.. అహ్మద్‌లా ఇతర దేశాల నుంచి వచ్చిన మొత్తం 30 మందిని జమ చేసి ఉక్రెయిన్ సరిహద్దు ప్రాంతానికి తరలించారు. అక్కడ బలవంతంగా వాళ్లకు ఆయుధ శిక్షణ ఇప్పించి.. యుద్ధంలోకి దింపారు. వాహనంలో తరలిస్తున్న క్రమంలో ఇదే అదనుగా అహ్మద్ దూకి పారిపోయే ప్రయత్నం చేశాడు. ఆ ప్రయత్నంలో అతని కాలికి గాయం కావడంతో రష్యా సైన్యానికి చిక్కాడు. యుద్ధం చేయాల్సిందేనని, లేకుంటే తామే చంపేసి డ్రోన్ దాడుల్లో చనిపోయినట్లు చిత్రీకరిస్తామని బెదిరించారు. దీంతో గత్యంతరం లేక రష్యా తరపున ఉక్రెయిన్ యుద్ధంలో అహ్మద్ పాల్గొంటున్నాడు. అయితే తన దగ్గర ఉన్న ఫోన్‌తో జరిగిందంతా ఓ సెల్ఫీ వీడియోగా తీసి భార్య అఫ్షా బేగంకు పంపాడు. అందులో.. తాను ఎదుర్కొన్న పరిస్థితులన్నీ వివరిం చాడు. నాతో పాటు ఉన్న 26 మంది మేం యుద్ధంలో పాల్గొనమని చెప్పాం. అందులో నలుగురు భారతీయులు ఉన్నారు. వాళ్లు నా మెడపై తుపాకీ పెట్టి.. యుద్ధం చేస్తావా? చస్తావా? అని బెదిరించారు. నా కాలికి గాయమైనా కనికరిం చకుండా హింసించారు. ఇప్పటికే 17 మంది మరణించారు. అందులో ఓ భారతీయుడు కూడా ఉన్నాడు. ఉద్యోగాల పేరిట బలవంతంగా ఈ నరకంలోకి మమ్మల్ని లాగారు. ఎట్టిపరిస్థితుల్లో మమ్మల్ని ఇక్కడకు పంపిన ఏజెంట్‌ను(ముంబైకి చెందిన కన్సల్టెన్సీ) వదలొద్దు అని అహ్మద్ ఆ వీడియోలో




చెప్పాడు. ఈ వీడియో ఆధారంగా అహ్మద్ భార్య అఫ్షా బేగం కేంద్ర విదేశాంగ శాఖకు ఓ లేఖ రాసింది. తన భర్త తమ కుటుంబానికి ఆధారమని, ఆయన్ని రక్షించాలని విదేశాంగ మంత్రి జై శంకర్‌ను ఉద్దేశిస్తూ వేడుకుంది. మరోవైపు.. హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీని సైతం కలిసి సాయం చేయాలని కోరింది. దీంతో.. ఆయన అహ్మద్‌ను వెనక్కి రప్పించాలంటూ కేంద్రానికి, రష్యాలోని భారత రాయబార కార్యాలయానికి విజ్ఞప్తి చేశారు. అహ్మద్ భార్య, హైదరాబాద్ ఎంపీ ఒవైసీ విజ్ఞప్తులతో కేంద్రం కదిలింది. అహ్మద్ గురించి వివరాలు సేకరించి విడిపించే ప్రయత్నం చేస్తామని మాస్కోలోని భారత రాయబార సిబ్బంది తడు మాము హామీ ఇచ్చారు. భారత విదేశాంగ శాఖ లెక్కల ప్రకారం.. రష్యా ఆర్మీలో 27 మంది భారతీయులు చిక్కుకుపోయారని, వారిని రక్షించే ప్రయత్నాలు చేస్తున్నామని, వాళ్ల కుటుంబాలతో నిరంతరంగా సంప్రదింపులు జరుపుతున్నామని చెబుతోంది.

### వికాసానికి, వినాశనానికి మధ్య పోరు



బిహార్ ఎన్నికలను ఎన్డీయే 'వికాసానికి', ఇండియా కూటమి 'వినాశనానికి' మధ్య జరుగుతున్న పోరుగా భాజపా అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జేపీ నడ్డా పేర్కొన్నారు. భాగస్వామ్య పక్షాలను అంతం చేసే పరాన్నజీవి పార్టీగా కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డారు. లాలూ ప్రసాద్ యాదవ్ నేతృత్వంలోని ఆర్జేడీ.. రంగ్‌దారీ (దోపిడీ), జంగల్‌రాజ్ (ఆటవిక పాలన), దాదాగిరీ (దౌర్జన్యం)లకు ప్రతీక అని విమర్శించారు. బిహార్‌లోని ఔరంగాబాద్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ఆయన ఈమేరకు ప్రసంగించారు. తాను పట్నాలోనే పుట్టానని, బిహార్‌లోనే 20 ఏళ్లు గడిపానని.. ఆర్జేడీ చీకటి యుగం గురించి తనకు తెలుసని కేంద్ర మంత్రి నడ్డా పేర్కొన్నారు. యువతకు ఉపాధి కల్పిస్తామని, వలసలను అడ్డుకుంటామని తేజస్వీ యాదవ్ ఇచ్చిన హామీలు.. 'భూమికి ఉద్యోగం కుంభకోణం'లో ఆర్జేడీ ప్రమేయాన్ని గుర్తుచేస్తున్నాయన్నారు. మాజీ గ్యాంగ్‌స్టర్ షహబుద్దీన్ తనయుడు ఒసామాకు రఘునాథ్‌పుర్ నుంచి టికెట్ ఇవ్వడంపై మండిపడ్డారు. బిహార్ విషయంలో ఆ పార్టీకి ఎంత శ్రద్ధ ఉందో ఇది తేటతెల్లం చేస్తోందన్నారు. తేజస్వీ యాదవ్ ఆచరణలో సాధ్యం కాని హామీలు ఇస్తున్నారని భాజపా ఎంపీ, కేంద్ర మాజీ మంత్రి రవిశంకర్ ప్రసాద్ విమర్శించారు. "2.6 కోట్ల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామని తేజస్వీ చెబుతున్నారు. దీనికి రూ.12 లక్షల కోట్లు అవసరం అవుతాయి. రాష్ట్ర మొత్తం బడ్జెట్ దాదాపు రూ.3 లక్షల కోట్లు. మరి ఎక్కడి నుంచి ఉద్యోగాలు కల్పిస్తారు?" అని ఓ మీడియా సమావేశంలో ప్రశ్నించారు. ఓటర్లకు ఆర్జేడీ తప్పుడు వాగ్దానాలు ఇస్తోందని, ఆ పార్టీని రాష్ట్ర ప్రజలు విశ్వసించరని చెప్పారు.

### బీహార్ 'గేమ్ ప్లాన్'
### లుకలుకలకు ఫుల్‌స్టాప్!



బీహార్‌లో గ్రాండ్ అలయన్స్ కీలక నిర్ణయం తీసుకుంది. ఆర్జేడీ అగ్రనేత తేజస్వీ యాదవ్‌ను ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించేందుకు అంగీకారం తెలిపింది. సీనియర్ నేత అశోక్ గెహ్లాత్ చొరవతో కూటమి పార్టీలు ఏకాభిప్రాయానికి వచ్చినట్లు కథనాలు వెలువడుతున్నాయి. మహాఘట్ బంధన్‌లో సీట్ల పంపకాలపై ఇప్పటికీ ఓ స్పష్టత కొరవడిన సంగతి తెలిసిందే. లెక్క తేలకపోవడంతో ఎవరికివారే అభ్యర్థులను ప్రకటించుకుని నామినేషన్లు దాఖలు చేయించారు. ఈ క్రమంలో పలు స్థానాల్లో మిత్రపక్షాల అభ్యర్థుల మధ్యే పోటీ నెలకొంది. అయితే దీనిని 'ఫ్రెండ్లీ పోటీ'గా అభివర్ణించుకున్న ఆర్జేడీ-కాంగ్రెస్‌లు.. మరో పక్క ఢిల్లీ పెద్దలతో సంప్రదింపులు జరుపుతూనే ఉన్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత అశోక్ గెహ్లాత్, మాజీ ఛత్తీస్‌గఢ్ సీఎం భూపేష్ బఘేల్ ప్నాట్నాలో నిన్నంతా బిజీబిజీగా గడిపారు. భాగస్వామ్య పార్టీల కీలక నేతలతో సమావేశమై సీటు పంపకాలపై నెలకొన్న సందిగ్ధాన్ని తొలగించినట్లు తెలుస్తోంది. మొత్తంగా 8 స్థానాల్లో పోటీ స్నేహపూర్వకంగా ఉండాలని నిర్ణయించుకు న్నారని, మరీ ముఖ్యంగా తేజస్వి యాదవ్‌ను సీఎం అభ్యర్థిగా ప్రకటించేందుకు కాంగ్రెస్ అంగీకరించినట్లు జాతీయ మీడియా సంస్థలు కథనాలు ఇచ్చాయి. కాంగ్రెస్ ఎంపీ అఖిలేష్ సింగ్ ఇప్పటికే ఈ విషయాన్ని ధృవీకరించారు. నేత దీపంకర్ భట్టాచార్య త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడుతుందని అన్నారు.

### ట్రంప్ నుంచి తప్పించుకునేందుకే
### సదస్సుకు మోదీ దూరం



మలేసియాలో జరగనున్న ఆసియాన్ సమ్మిట్‌కు ప్రధాని నరేంద్ర మోదీ హాజరుకావడం లేదనే సంగతి తెలిసిందే. దీంతో మోదీ లక్ష్యంగా కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నుంచి తప్పించుకునేందుకే ఆయన ఈ సమావేశానికి వెళ్లడం లేదంటూ ఘాటు వ్యాఖ్యలు చేసింది. ఈ మేరకు కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. 'చాలా రోజులుగా ఈ సదస్సు గురించి ఊహాగానాలు వినిపిస్తూనే ఉన్నాయి. మోదీ దీనికోసం కౌలాలంపూర్ వెళ్తారా? లేదా? అని. ఇప్పుడు వెళ్లడం లేదని తేలిపోయింది. అంటే ప్రపంచ నాయకులను ఆలింగనం చేసుకొని ఫొటో తీసుకోవడంతో పాటు తనని తాను విశ్వగురువుగా చాటుకొనే అవకాశం కోల్పోయారు. మోదీ ఈ సదస్సుకు వెళ్లకపోవడానికి కారణం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా అక్కడ ఉండటమే. కొన్ని వారాల క్రితం ఈజిప్టులో జరిగిన గాజా శాంతి సమావేశానికి కూడా మన ప్రధాని హాజరుకాలేదు. ట్రంప్ ఆహ్వానాన్ని తిరస్కరించిన కారణంగా.. ఆయనపై ప్రశంసలు కురిపిస్తూ సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడుతున్నారు. కానీ, ట్రంప్ ఆపరేషన్ సిందూర్‌ను తానే ఆపానని 53 సార్లు.. రష్యా చమురును భారత్ కొనుగోలు నిలిపివేసిందని ఐదుసార్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో ట్రంప్‌తో కలవకుండా మోదీ జాగ్రత్త పడుతున్నారు' అని విమర్శించారు. మలేసియాలో ఈనెల 26 నుంచి 28 వరకు ఆసియాన్ సదస్సు జరగనుంది. దీనికి ట్రంప్‌తో సహా ప్రపంచ నాయకులు హాజరుకానున్నారు. ఇందులో మోదీ వర్చువల్‌గా పాల్గొననున్నారు. విదేశాంగ మంత్రి జై శంకర్ అక్కడ భారత్ తరపున ప్రాతినిధ్యం వహించనున్నారు.

# 2030 నాటికి కల్పించేలా “రోడ్ మ్యాప్”

లైఫ్ సైన్సెస్ లో 2030 నాటికి కొత్తగా రూ.లక్ష కోట్ల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకొచ్చి... 5 లక్షల మందికి ఉపాధి కల్పించాలనే సంకల్పంతో “రోడ్ మ్యాప్”ను సిద్ధం చేస్తున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చెప్పారు. ఆస్ట్రేలియా లైఫ్ సైన్సెస్ అత్యున్నత నిర్ణాయక సంస్థ ‘ఆస్‌బయోటెక్’, విక్టోరియా రాష్ట్ర ప్రభుత్వం సంయుక్త నిర్వహణలో మెల్ బోర్న్ లో నిర్వహిస్తున్న ‘ఆస్‌బయోటెక్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ 2025’లో ఆయన గురువారం కీలకోపన్యాసం చేశారు. రెండేళ్లలో తెలంగాణ లైఫ్ సైన్సెస్ రంగం సాధించిన పురోగతి, భవిష్యత్తు ప్రణాళికలు, అవకాశాలు, ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అనుకూలతలను ఈ సందర్భంగా ఆయన వివరించారు. తెలంగాణను “గ్లోబల్ లైఫ్ సైన్సెస్ హబ్ “గా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున తీసుకుంటున్న చర్యలను వెల్లడించారు. 250 బిలియన్ డాలర్లకు చేర్చేలా.... భౌగోళికంగా 11వ స్థానం, జనాభాలో 12వ స్థానంలో ఉన్నప్పటికీ, దేశ స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ)లో తెలంగాణ వాటా 5 శాతం కంటే ఎక్కువగా ఉందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. 2024-2025లో తెలంగాణ జీఎస్ డీపీ వృద్ధి రేటు 8.2 శాతం కాగా, జాతీయ సగటు కేవలం 7.6 శాతం మాత్రమే ఉందన్నారు. గత 20 నెలల కాలంలో కొత్తగా రూ.3.2 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి రాగా, ఇందులో లైఫ్ సైన్సెస్ రంగం వాటా రూ.63వేల కోట్లు అని చెప్పారు. లైఫ్ సైన్సెస్ ఎగుమతులు గతేడాది ఏప్రిల్?డిసెంబర్ మధ్య కాలంలోనే రూ.26వేల కోట్ల మార్కును దాటాయన్నారు. తెలంగాణ లైఫ్ సైన్సెస్ రంగం ఆర్థిక వ్యవస్థ విలువను ప్రస్తుతం ఉన్న 80 బిలియన్ డాలర్ల నుంచి 2030 నాటికి 250 బిలియన్ డాలర్లకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఇందుకోసం త్వరలోనే “కాంప్రహెన్సివ్ లైఫ్ సైన్సెస్ పాలసీ” ని అందుబాటులోకి తెస్తామన్నారు. భారత్ నుంచి హైదరాబాద్ మాత్రమే.... ప్రముఖ కన్సల్టింగ్ సంస్థ సీబీఆర్ఈ రూపొందించిన ‘గ్లోబల్ లైఫ్ సైన్సెస్ అట్లాస్ 2025’లో ప్రపంచంలోని అత్యుత్తమ లైఫ్ సైన్సెస్ క్లస్టర్లలో హైదరాబాద్ కు చోటు దక్కిందన్నారు. బోస్టన్, శాన్ ఫ్రాన్సిస్కో, కేంబ్రిడ్జ్, బీజింగ్, టోక్యో సరసన మన నగరం నిలిచిందన్నారు. ఈ జాబితాలో భారత్ నుంచి చోటు దక్కించుకున్న ఏకైక నగరం హైదరాబాద్ మాత్రమే అని అన్నారు. లైఫ్ సైన్సెస్ ఆఫీస్



లీజింగ్ 2022లో 0.6 మిలియన్ చదరపు అడుగులు ఉండగా...2024లో ఏకంగా నాలుగు రెట్లు పెరిగి 2.4 మిలియన్ చదరపు అడుగులకు చేరిందన్నారు. లైఫ్ సైన్సెస్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్, సెంటర్ ఫర్ ది ఫోర్త్ ఇండస్ట్రియల్ రివల్యూషన్, ఇతర అంతర్జాతీయ దిగ్గజ సంస్థల భాగస్వామ్యంతో రాబోయే “బయో-డిజిటల్” యుగానికి కావాల్సిన అత్యుత్తమ నైపుణ్యమున్న మానవ వనరులను తయారు చేసే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం తీసుకుందన్నారు. మా నినాదం “ఇన్వెంట్ ఇన్ తెలంగాణ”... మా నినాదం మేడిన్ ఇండియా కాదు... ఇన్వెంట్ ఇన్ తెలంగాణ అని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. లైఫ్ సైన్సెస్ పరిశ్రమల ఏర్పాటుకు అనువైన “ఎకో సిస్టం” తెలంగాణ బ్రాండ్ ను విశ్వవ్యాప్తం చేస్తుందన్నారు. జీనోమ్ వ్యాలీ, మెడికల్ డివైసెస్ పార్క్, బీ హబ్, భారత్ ఫ్యూచర్ సిటీ, పారిశ్రామికాభివృద్ధిని ప్రోత్సహించే ప్రగతిశీల, ప్రోత్సా హకర విధానాలు, ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలు, ప్లగ్-అండ్-ప్లే పారిశ్రామిక పార్కులు, అనుమతుల కోసం సింగిల్ విండో సిస్టమ్ , దేశంలోనే సాటి లేని స్టెమ్ టాలెంట్, స్థిరమైన ప్రభుత్వం, సమర్థవంతమైన నాయకత్వం, ఎక్కడైనా సులభంగా చేరుకునేలా రవాణా సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయన్నారు.

### ఈ రంగాల్లో పెట్టుబడులు పెట్టండి....

సెల్ అండ్ జీన్ థెరపీ, బయోలాజిక్స్ అండ్ బయోసిమిలర్స్, ఎంఆర్ఎన్ఏ వ్యాక్సిన్లు, కాంట్రాక్ట్ రీసెర్చ్, డెవలప్మెంట్ అండ్ మాన్యుఫ్యాక్చరింగ్, డయాగ్నస్టిక్స్, మెడ్‌టెక్, ఏఐ ఆధారిత డిజిటల్ హెల్త్ , హెల్త్‌టెక్, ఏపీఐ బల్క్ డ్రగ్ ఉత్పత్తి, ఫార్మా ప్యాకేజింగ్, గ్లాస్ ట్యూబింగ్, ట్రాన్స్‌లేషనల్ బయోటెక్ రీసెర్చ్, ఏఐ ఆధారిత డ్రగ్ డిస్కవరీ, జీనోమిక్స్ , గ్రీన్ బయో మాన్యుఫ్యాక్చరింగ్,అగ్రి బయోటెక్, యానిమల్ హెల్త్ తదితర రంగాల్లో తెలంగాణ లో అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. వీటిల్లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని ఆస్ట్రేలియా కంపెనీలను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సదస్సు “విక్టోరియా?తెలంగాణ ఇన్నోవేషన్ కారిడార్” కు నాంది పలకాలని ఆకాంక్షించారు. రాబోయే ఫిబ్రవరిలో హైదరాబాద్ లో నిర్వహించనున్న బయో ఏషియా సదస్సుకు హాజరు కావాలని దిగ్గజ లైఫ్ సైన్సెస్ పరిశ్రమలను ఆహ్వానించారు. కార్యక్రమంలో విక్టోరియా రాష్ట్ర మంత్రులు రోస్ స్పెన్స్, డానీ పియర్సన్ ఎంపీ, ఆస్ బయోటెక్ ఛైర్మన్ డా. జేమ్స్ క్యాంప్‌బెల్, తెలంగాణ ఇన్వెస్ట్మెంట్ సెల్ డైరెక్టర్ మధుసూదన్, తెలంగాణ లైఫ్ సైన్సెస్ ఫౌండేషన్ సీఈవో శక్తి నాగప్పన్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రికి... పదవీ గండం?

-మొదటిపేజీ తరువాయి

మాట్లాడటం అసాధ్యమన్నది రేవంత్ రెడ్డి వర్గీయుల వాదననిజానికి రేవంత్ రెడ్డిపై పార్టీ హైకమాండ్ కు నిజంగా అసంతృప్తి ఉంటే ఆయనను ఏదో ఒక వంకతో పదవి నుంచి తప్పించే వారు. అంతే తప్ప కాంగ్రెస్ నేతలతో ఆయన పనితీరును తప్పుపట్టే పనిని ఏ పార్టీ నాయకత్వం చేయదన్నది వాస్తవం. నిజానికి తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ ఇచ్చినప్పుడు కూడా రెండు సార్లు అధికారంలోకి రాలేదు. 2014 లో కాంగ్రెస్ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చినప్పటికీ 2014, 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవలేకపోయింది. నిజంగా ప్రజలకు కేసీఆర్ పై గురి కుదిరి ఉంటే 2014 ఎన్నికల్లో విజయంతో సరిపెట్టేవారు. రెండోసారి కూడా ఆయనకే పట్టం కట్టారంటే కాంగ్రెస్ నేతల పట్ల సరైన నమ్మకం లేకపోవడమే. అంతేకాకుండా కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వం ప్రజలను కూడా ఆ రెండు ఎన్నికల్లో ఆకట్టులేకపోయిందని రేవంత్ వర్గీయులు అంటున్నారు. 2023 ఎన్నికలకు ముందు పీసీసీ చీఫ్ పదవి దక్కించుకున్న తర్వాత రేవంత్ రెడ్డి జనంలోకి వెళ్లడమే కాకుండా పార్టీని గెలుపు దిశగా తీసుకు వచ్చారంటున్నారు. కేసీఆర్ మాటలకు ధీటుగా రేవంత్ రెడ్డి ప్రసంగం కూడా ప్రజలను ఆకట్టుకోవడం గత ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఒక కారణమన్న విశ్లేషణలు కూడా ఉన్నాయి. దీంతో పాటు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు కూడా బాగా పనిచేయడం వల్లనే కాంగ్రెస్ గెలుపు సాధ్యమయింది. ఈ పరిస్థితుల్లో రేవంత్ రెడ్డిని తప్పించి మరొకరిని ముఖ్యమంత్రి పదవిలో కూర్చోబెట్టే సాహసం కాంగ్రెస్ హైకమాండ్ చేసే అవకాశం లేదు. నిధులు లేకపోయినా ఇచ్చిన హామీలను అమలు చేశారని, ముఖ్యమంత్రిపై పార్టీలో వ్యతిరేకత లేదన్నది వారుచెబుతున్న మాట. మొత్తం మీద తప్పుడు ప్రచారం చేయవద్దంటూ రేవంత్ రెడ్డి వర్గీయులు సోషల్ మీడియాలో వార్నింగ్ ఇస్తున్నారు.

# కాంగ్రెస్ సోషల్ మీడియా కకావికలం

**హైదరాబాద్ :** మంత్రుల మధ్య సయోధ్య లేదు. చివరికి సాటి మంత్రిని మరో మంత్రి దున్నపోతు అని అనడానికి కూడా వెనుకాడడం లేదు. ఇది వివాదానికి కారణమైంది.. ఆ తర్వాత పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండ సురేఖ మధ్య వివాదాలు ఏర్పడ్డాయి. మధ్యలోకి కుండా సురేఖ కుమార్తె సుస్మిత రావడంతో ఆ వివాదం మారింత పెరిగింది. దీంతో స్వయంగా ముఖ్యమంత్రి కల్పించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. చివరికి ఆ వివాదం తాత్కాలికంగా ముగిసినప్పటికీ పార్టీకి విపరీతమైన డ్యామేజ్ చేసింది. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియాలో ముసలం ఏర్పడింది. కాంగ్రెస్ పార్టీకి సంబంధించి సోషల్ మీడియాలో కీలకంగా వ్యవహరించిన బీటెక్ వంశీ అలియాస్ వంశీ తన పదవికి రాజీనామా చేశారు. రాజీనామా చేస్తున్నందుకు గల కారణాలను ఆయన సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియాను తాము కష్టపడి నిలబెట్టుకున్నామని.. కానీ చూస్తుండగానే అది కూలిపోతోందని.. దానికి కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా చైర్మన్ కారణమని వంశీ తన పోస్టులో పేర్కొన్నారు. గుండె బరువెక్కి, ఆవేదనతో రాజీనామా చేస్తున్నానని ఆయన ప్రకటించారు.. పార్లమెంట్ ఎన్నికల వరకు సోషల్ మీడియాలో ఎటువంటి సమస్య లేదని.. తమ పూర్తి స్వేచ్ఛతో పని చేశామని.. ఎప్పుడైతే ప్రైవేట్ వ్యక్తులు సోషల్ మీడియాలోకి వచ్చారో.. అప్పుడే పరిస్థితులు మారిపోయాయని వంశీ పేర్కొన్నారు. సోషల్ మీడియా పై ఎటువంటి అవగాహన లేని వ్యక్తులను తీసుకొచ్చారని.. వారంతా కూడా కష్టపడి పని చేసిన తన లాంటి వారిని అవమానానికి గురి చేశారని వంశీ తన లేఖలో ప్రస్తావించారు. ఉద్యోగాలు మానేసి.. పార్టీ కోసం కష్టపడిన సోషల్ మీడియా కార్యకర్తలకు అవకాశాలు కల్పించాలని కోరితే.. వివిధ కారణాలను చెబుతూ దాటవేశారని వంశీ ఆవేదన వ్యక్తం చేశారు. ఉంటే ఉండండి.. పోతే పొండి అంటూ నాయకులు చేస్తున్న వ్యాఖ్యలు తీవ్ర ఆవేదనకు గురి చేస్తున్నాయని వంశీ పేర్కొన్నారు. ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు గడిచిపోయినప్పటికీ.. ఇప్పటికీ తమను మభ్య



పెడుతూనే ఉన్నారని వంశీ ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సోషల్ మీడియాలో తనకు మాత్రమే కాదని.. అందరికీ ఇలాంటి పరిస్థితే ఎదురవుతోందని వంశీ వివరించారు.“ఇతర విభాగాల చైర్మన్ల ను మార్చినట్టే.. సోషల్ మీడియా చైర్మన్ కూడా మారితే పార్టీకి మళ్ళీ పూర్వ వైభవం తీసుకురావడానికి ప్రయత్నించాం. ఇదే విషయాన్ని రాష్ట్రంలో ఉన్న సోషల్ మీడియా వారియర్స్ అందరికీ చెప్పుకుంటూ వచ్చాం.. మీ కార్యాలయంలో పనిచేసే ప్రైవేట్ ఉద్యోగులకు పార్టీ పదవులు ఇచ్చారంటే పార్టీలో మీకెంత పవర్ ఉందో ఊహించగలం. కానీ ఆ పవర్ ను పనిచేసిన కార్యకర్తల కోసం ఉపయోగించి ఉంటే ఒకరైన బాగుపడేవారు. పార్టీ గెలుపు కోసం కష్టపడిన కార్యకర్తలను విస్మరించారు. 10 సంవత్సరాలు గులాబీ పార్టీ ప్రభుత్వ ఫలాలు పొంది.. పదవులు అనుభవించిన వారికి.. కాంగ్రెస్ పార్టీ ఓటమి కోసం కృషి చేసిన వారికి పదవులు ఇవ్వడం దేనికి.. ఇది పార్టీలో అంతర్గత సమస్యలను తెచ్చిపెడుతుంది కదా.. చివరిగా నేను చెప్పేది ఒకటే విషయం.. పార్టీ అనేది కార్యకర్తల సమూహం. వారికి గౌరవం ఇవ్వాలి. కార్యకర్తలను ఉద్యోగులుగా మార్చుకోవాలి అను చూడడం దారుణం. పార్టీని చెప్పుచేతల్లో ఉంచాలనుకోవడం పార్టీ విధానాలకు పూర్తి విరుద్ధం. కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అంటే స్మార్ట్ ఫోన్లు, లాప్టాప్ లు మాత్రమే కాదు. అంతకుమించిన శ్రమ ఉంటుంది. పార్టీ ఏజెండాను 365 రోజులు ప్రజలకు చేరవేసిన చరిత్ర మాది. అటువంటి వేలాదిమంది కార్యకర్తలకు కృషి చేస్తే మీరు పదవులు అనుభవిస్తున్నారు. ఈ రాజీనామా వెనుక ఎవరి బలవంతం లేదు. పూర్తిగా నా వ్యక్తిగతం. ఇకనుంచి కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తగా మాత్రమే పనిచేస్తాను. నా రాజీనామాతో నైనా పార్టీ నాయకత్వం మారాలి. పార్టీలో పని చేసే సోషల్ మీడియా కార్యకర్తలకు న్యాయం చేయాలని” వంశీ ఆ పోస్టులో పేర్కొన్నారు.

## టీచర్లకు టెన్షన్..

**హైదరాబాద్ :** ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ అర్హత తప్పనిసరి చేసింది ఎన్‌సీటీఈ. దీనిపై సుప్రీం కోర్టుకు వెళ్లగా అత్యున్నత న్యాయస్థానం కూడా నిర్ణీత గడువులోగా టెట్ అర్హత సాధించాలని స్పష్టం చేసింది. టెట్ లేనివారికి పదోన్నతులు, ఇంక్రిమెంట్ల విషయంలో ప్రాధాన్యం ఇవ్వొద్దని పేర్కొంది. అయితే రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలల్లో ఇప్పటికే విధుల్లో ఉన్న టీచర్లకు టెట్ పరీక్ష నుంచి మినహాయింపు ఇవ్వాలన్న వినతిని ఎన్‌సీటీఈ తాజాగా పూర్తిగా తిరస్కరించింది. గతంలో ఎంపికైన ఉపాధ్యాయులకు కొంత వెసులుబాటు ఇవ్వాలని సంఘాలు, టీచర్లు రాసిన పత్రాలను తోసిపుచ్చింది.ఇటీవల సుప్రీం కోర్టు తీసుకున్న కీలక నిర్ణయం ప్రకారం, ఏ ప్రభుత్వ టీచర్ అయితే 5 ఏళ్లకు పైగా సర్వీసు పూర్తి చేశాడో, అలాంటి ప్రతీ ఒక్కరూ రెండు సంవత్సరాల వ్యవధిలో టెట్ అనివార్యంగా ఉత్తీర్ణత సాధించాల్సిందే. ఇది ఇటీవల 2017లో పార్లమెంట్‌లో దిద్దుబాటు చేసిన నిబంధనలకు అనుగుణంగా తీసుకున్న తీర్పు కావడం గమనార్హం. సుప్రీం ధర్మాసనం చెప్పిన తీర్పును 2017లో పార్లమెంట్ చేసిన తీర్మానాన్నే ఆధారంగా చూపారు.

## స్థానిక ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధన రద్దు

-మొదటిపేజీ తరువాయి

సవరణలు చేయనున్నారు. ముఖ్యంగా, పంచాయతీరాజ్ చట్టంలోని సెక్షన్ 21(3)ను పూర్తిగా తొలగించాలని కేబినెట్ స్పష్టం చేసింది. ప్రభుత్వ నిర్ణయం ప్రజాస్వామ్య స్ఫూర్తిని బలోపేతం చేస్తుందని, మరింత మందికి ప్రజాప్రతినిధులుగా పనిచేసే అవకాశం కల్పిస్తుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల నాటికి ఈ సవరణలు పూర్తిస్థాయిలో అమల్లోకి వచ్చే అవకాశం ఉంది.

## కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడించండి

-మొదటిపేజీ తరువాయి

ప్రజలవద్దకు వెళ్లి వారితో మమేకమై కాంగ్రెస్ దుష్ట పాలన పట్ల మరింత అవగాహన కల్పించి భారీ మెజారిటీ కోసం గట్టి ప్రయత్నం చేయాల్సి ఉన్నదని పార్టీ నేతలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పునరుద్ఘాటించారు. నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ దోపిడీ పాలనతో ఇప్పటికే రాష్ట్రం గుల్ల గుల్ల అయ్యిందని, ఇక జూబ్లీహిల్స్‌లో తన అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ ఓ రౌడీషీటర్‌ను నిలబెట్టి హైదరాబాద్ ప్రజల విజ్ఞతకు కఠిన పరీక్ష పెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. విజ్ఞులైన జూబ్లీ హిల్స్ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నిలబెట్టిన రౌడీ షీటర్ ఫ్యామిలీ నుంచి వచ్చిన అభ్యర్థిని చిత్తుగా ఓడించి, జూబ్లీహిల్స్ గౌరవాన్ని హైదరాబాద్లో శాంతి భద్రతలను కాపాడుకుంటారని విశ్వాసం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల నేపథ్యంలో, బిఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న మాగంటి సునీత గోపీనాథ్ భారీ మెజారిటీతో గెలుపు లక్ష్యంగా, పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన, ఎర్రవెల్లి నివాస ప్రాంగణంలో సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో.. పోటీలో ఉన్న అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ సహా, ఉప ఎన్నిక కోఆర్డినేటర్లుగా ఉన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహా పార్టీ సీనియర్ నేతలు మాజీ మంత్రులు ఎమ్మెల్యేలు హరీష్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్,మాజీ ఎమ్మెల్సీ మహమూద్ అలీ, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, సబితా ఇంద్రారెడ్డి, జి జగదీశ్ రెడ్డి, లక్ష్మారెడ్డి, వేముల ప్రశాంత్ రెడ్డి, చామకూర మల్లారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు, పాల్గొన్నారు. వీరితో పాటు జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ల, క్లస్టర్ల ఇంచార్జులు పాల్గొన్నారు. వారిలో బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు,మాజీ ఎమ్మెల్యేలు, మాజీ చైర్మన్లు, పార్టీ సీనియర్ నేతలు, ముఖ్య నేతలు, స్థానిక కార్పొరేటర్లు,మాజీ కార్పొరేటర్లు, తదితర పార్టీ కీలక నేతలు పాల్గొన్నారు. ఈ సమావేశం సందర్భంగా పార్టీ అభ్యర్థి గెలుపు దిశగా ఇప్పటికే ప్రజల్లో సానుకూల స్పందన వ్యక్తమవుతున్న నేపథ్యంలో క్షేత్రస్థాయిలో ఇప్పడిదాకా కొనసాగుతున్న ప్రచారం సంబంధిత అంశాల మీద అధినేత కు ఇంచార్జీలు రిపోర్ట్ చేశారు. పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ భారీ మెజారిటీతో గెలుపుకోసం అనుసరించాల్సిన వ్యూహాలు ఎత్తుగడలు, కార్యాచరణకు సంబంధించి, అధినేత కేసీఆర్ సమావేశంలో సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో రాష్ట్రంలో దిగజారిన అభివృద్ధి గురించి, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో తలెత్తిన ప్రమాదకర పరిస్థితులను గురించి వారికి ఇంటింటికీ తిరిగి వివరించాలని పార్టీ నేతలకు అధినేత కేసీఆర్ ఉద్ఘాటించారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనాకాలంలో అమలు చేసిన అభివృద్ధికార్యక్రమాలు, మానవీయ కోణంలో అమలుచేసిన సంక్షేమ పథకాలు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఎందుకు మాయమయ్యాయనే విషయాన్ని ప్రజలతో కలిసి చర్చించాలని అధినేత కేసీఆర్ సూచించారు.

## గోవధ జరిగితే పోలీసుల ప్రవర్తన



-మొదటిపేజీ తరువాయి


అని ప్రశ్నించారు. తక్షణమే డీజీపీ క్షమాపణ చెప్పడంతోపాటు ఆ వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన చేసిన కామెంట్స్‌కు వ్యతిరేకంగా డీజీపీ కార్యాలయాన్ని ముట్టడికి బీజేపీ నాయకులు యత్నించారు. వాళ్లను మార్గమధ్యలోనే పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. తమను అరెస్టు చేయడంపై నేతలు మండిపడ్డారు. అంతకంటే ముందు బీజేపీ సీనియర్ నేతలు సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ప్రశాంత్ సింగ్‌ను పరామర్శించారు. అతని ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. సోనూ సింగ్ వైద్యానికి అయ్యే ఖర్చును పార్టీ భరిస్తుందని, అతనికి అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం ఆయా నేతలతో కలిసి మీడియాతో మాట్లాడారు. గోవులను చట్టానికి విరుద్ధంగా కబేళాకు తరలిస్తున్నారని గోవులను రక్షించే ధర్మ కార్యం కోసం నిరంతరం పాటుపడుతున్న ప్రశాంత్ సింగ్ పై కాల్పులు జరపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇది దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. ప్రభుత్వం, పోలీసులు చేయాల్సిన పనిని చేతులెత్తేస్తే... ఆ పనిని నెరవేరుస్తున్న భజరంగ్ దళ్ కార్యకర్తలు చట్టానికి లోబడి గోమాతలను రక్షిస్తుంటే దాడులు చేసి చంపాలని చూస్తున్నారన్నారు. గతంలో సంజయ్ అనే వ్యక్తిపై కార్లు పైకి ఎక్కించి చంపాలని చూశారన్నారు. గోవధ నిషేధ చట్టాన్ని అమలు చేస్తే ముస్లిం ఓట్లు పోతాయని కాంగ్రెస్, బీఆర్ఎస్ భయపడుతున్నాయని నేతలు మండిపడ్డారు. ఆనాడు బీఆర్ఎస్ పాలనలో ఎంఐఎం నేతలు గోవులను వధించారన్నారు. అడ్డుకున్న వాళ్లపై కాల్పులు జరుపుతున్నారని... దాడులు చేస్తున్నారని పేర్కొన్నారు. సహనానికి హద్దు ఉంటుందని... పరికితనంగా భావిస్తే ఖబడ్దార్ అని హెచ్చరించారు. గోవులను గోశాలకు తరలిస్తామని చెప్పడం కాదని గోవధ చట్టాన్ని అమలు చేసి చేతల్లో చూపాలని సీఎంకు సవాల్ చేశారు. సోనూ సింగ్ (ప్రశాంత్ సింగ్) రూ.5 లక్షలు డిమాండ్ చేశారని చెప్పడం దుర్మార్గమని పేర్కొన్నారు. ఇబ్రహీం వ్యాపారానికి రూ.కోటి నష్టం వాటిల్లిందని చెప్పడం సిగ్గు చేటు అన్నారు. గోవులను వధించడం తప్పని చెప్పకుండా, గన్ ఎక్కడి నుంచి వచ్చిందో చెప్పకుండా నిందితుడికి వత్తాసు పలకడం దుర్మార్గమని విమర్శించారు. హిందువుల మనోభావాలను, హిందూ ధర్మాన్ని హేళన చేస్తే, గోరక్షకులను అవమానిస్తే కేసీఆర్‌కు పట్టిన గతే పడుతుందని అన్నారు బీజేపీ నేతలు. గోవులను వధించే వాళ్లను పట్టుకోకుంటే భజరంగ్ దళ్ కార్యకర్తలు చేతులు ముడుచుకుని కూర్చోరని, వాళ్లే పట్టుకుని తగిన గుణపాఠం చెబుతారని అన్నారు బీజేపీ నేతలు. తమ సహనాన్ని పిరికితనంగా భావిస్తే... ఏం చేసే వాళ్లమో మీరే చూస్తారని వార్నింగ్ ఇచ్చారు. “అసలు రివాల్వర్ ఎక్కడి నుండి వచ్చింది? పోలీసుల వైఫల్యం కాదా? గోవుల దందా చేసేటోడి వద్ద రివాల్వర్ ఉందంటే పోలీసులు, ప్రభుత్వం అట్టాంటి వాళ్లను ఎట్లా పెంచి పోషిస్తుందో అర్థం చేసుకోవాలి. ఇదే అంశంపై డీజీపీకి వినతి పత్రం అందించేందుకు వెళుతుంటే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని అడ్డుకుని అరెస్ట్ చేయడం దుర్మార్గం. ప్రజలు ఆలోచించాలి. కాంగ్రెస్, బీఆర్ఎస్ దుర్మార్గాలవల్లే గోవధ యథేచ్ఛగా జరుగుతోంది.” అని బండి సంజయ్ ఆరోపించారు. కె.లక్ష్మణ్ ఏమన్నారంటే... “రాష్ట్రంలో అసలు శాంతి భద్రతలు ఉన్నాయా? ఇప్పటికే 500కుపైగా హత్యలు జరిగాయి. యథేచ్ఛగా గన్ కల్చర్ పెరిగిపోయింది. పోలీసులు కూడా దాడులకు గురవుతున్నారు. హోంశాఖ సీఎం వద్దే ఉంది. రియల్ ఎస్టేట్ గొడవల్లో కాల్పులు, ఎక్కడపడితే అక్కడ కాల్పులు జరుగుతున్నాయి. సీఎంకు ఆర్థిక లావాదేవీలు, ఢిల్లీ యాత్రలు తప్ప పాలన పట్టడం లేదు. రాష్ట్రంలో పాలన పడకేసింది. మంత్రులంతా వివాదాల్లో, విమర్శల్లో కూరుకుపోయారు. శాంతి భద్రతలను గాలికి వదిలేశారు. గోవధ నిషేధ చట్టం అమలులో ప్రభుత్వం విఫలమైతే వాల్మీకీ యువకుడైన ప్రశాంత్ సింగ్ గోమాతలను రక్షిస్తే కాల్పులు జరుపుతారా? పోలీసులు చేయాల్సిన పనిని ప్రశాంత్ చేస్తే అతనిపైనే కాల్పులు జరిపి ఆరోపణలు చేయడం సిగ్గు చేటు.”

# సంపాదకీయం

## సమతుల్య ఆహారంతోనే ఆరోగ్యం

మనిషి జీవితానికి మూలం ఆహారం. జీవన శక్తి, ఆరోగ్యం, ఆయుష్షు అన్నీ ఆహారం పైనే ఆధారపడి ఉంటాయి. ఆరోగ్యకరమైన, పోషక విలువలతో కూడిన ఆహారం మన శరీరానికి శక్తినిస్తుంది, మనసుకు సమతుల్యతను ప్రసాదిస్తుంది. ఈ ఆహార ప్రాధాన్యతను గుర్తుచేసే రోజే జాతీయ ఆహార దినోత్సవం. ప్రతి సంవత్సరం అక్టోబర్ 24న దేశ వ్యాప్తంగా ఈ దినోత్సవాన్ని జరుపు కుంటారు. దీని ప్రధాన ఉద్దేశ్యం ప్రజల్లో ఆరోగ్యకరమైన ఆహారం, పోషకాహారం, ఆహార భద్రత పట్ల అవగాహన కల్పించడం. ప్రపంచ వ్యాప్తంగా అక్టోబర్ 16న ప్రపంచ ఆహార దినోత్సవం జరుపుకుంటారు. ఇది 1945లో ఐక్యరాజ్య సమితి ఆహార మరియు వ్యవసాయ సంస్థ స్థాపనకు గుర్తుగా ప్రారంభమైంది. భారతదేశం దీనికి విస్తరణగా అక్టోబర్ 24న జాతీయ ఆహార దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. భారతదేశం స్వాతంత్ర్యం అనంతరం తీవ్ర ఆహార కొరతను ఎదుర్కొంది. 1950-60 దశకాల్లో దేశ ఆర్థిక పరిస్థితి దెబ్బతింది. ఆహార ధాన్యాల దిగుమతులపై ఆధారపడిన పరిస్థితి నెలకొంది. ఈ సంక్షోభం దృష్ట్యా ప్రభుత్వం 1965లో హరిత విప్లవం కార్యక్రమాన్ని చేపట్టి వ్యవసాయోత్పత్తిని గణనీయంగా పెంచింది. 1970 నాటికి భారత్ ఆహార స్వావలంబన సాధించింది. 1951లో దేశవ్యాప్తంగా ఉత్పత్తి అయిన ధాన్యం 51 మిలియన్ టన్నులుగా ఉండగా, 2023 నాటికి అది 329 మిలియన్ టన్నులకు చేరింది. గోధుమ, వరి, జొన్న, మక్క వంటి ధాన్యాల ఉత్పత్తిలో ప్రపంచంలో భారత్ టాప్ త్రయంలో స్థానం పొందింది. కానీ ఉత్పత్తి పెరిగినా ప్రజల్లో పోషకాహార లోపం ఇంకా తీవ్రమైన సమస్యగానే ఉంది. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం భారత దేశంలో ఐదేళ్ల లోపు పిల్లల్లో 35.5 శాతం వృద్ధి తగ్గిన వారు, 32.1 శాతం బరువు తక్కువగా ఉన్నవారు, మహిళల్లో 57 శాతం రక్తహీనతతో బాధపడు తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఈ శాతం మరింత ఎక్కువగా ఉంది. ఇది మన ఆహార అలవాట్లు, పోషక విలువల లేమి, ఆహార విద్య కొరత కారణంగా ఏర్పడిన దుస్థితి. మన ఆహారపు పద్ధతులు కాలక్రమేణా విపరీతంగా మారాయి. తరం మార్పుతో పాటు ఫాస్ట్ ఫుడ్, ప్రాసెస్డ్ ఆహారాలు, ప్యాకేజ్డ్ పదార్థాల వాడకం పెరిగింది. పూర్వం గృహాల్లో సిద్ధం చేసే సహజ ఆహారం స్థానంలో నేడు జంక్ ఫుడ్‌కి ప్రాధాన్యం పెరిగింది. దీని ఫలితంగా ఊబకాయం, డయాబెటిస్, హైపర్ టెన్షన్, హృద్రోగాలు వంటి జీవనశైలి జనిత వ్యాధులు విస్తరించాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ 2023 నివేదిక ప్రకారం భారత దేశంలో 20 నుండి 40 ఏళ్ల మధ్య వయస్సు గల యువతలో 25 శాతం మందికి పైగా ఊబకాయ సమస్యతో బాధపడు తున్నారు. అదే సమయంలో పిల్లల్లో డయాబెటిస్ కేసులు కూడా గత దశాబ్దంలో రెండింతలు పెరిగాయి. ఈ నేపథ్యంలో జాతీయ ఆహార దినోత్సవం మనకు ఒక మేలుకొలుపు పిలుపు. ఆహారం కేవలం శారీరక అవసరం కాదు, అది ఒక సామాజిక, సాంస్కృతిక అంశం కూడా. భారతీయ ఆహార సంస్కృతి ప్రకృతితో ముడిపడి ఉంటుంది. తినే ముందు భోజనానికి నమస్కరించడం, పచ్చిమిరప, ఉప్పు, పెరుగు, నిమ్మరసం వంటి వాటిని సమతుల్యంగా వాడటం మన సాంప్రదాయం. ఉదయం తేలికపాటి ఆహారం, మధ్యాహ్నం పూర్తి భోజనం, రాత్రి తక్కువ భోజనం అనే పద్ధతి వైద్యపరమైన ఆధారాలపై నిర్మితమైంది. ఇవన్నీ మన పూర్వీకుల శాస్త్రీయ ఆహార చైతన్యానికి నిదర్శనం. భారతదేశంలో ప్రభుత్వం కూడా పోషకాహార లోపం నివారణ కోసం పలు కార్యక్రమాలు చేపట్టింది. 1975లో ప్రారంభమైన ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ సర్వీసెస్, 1995లో ప్రారంభమైన మిడ్డే మీల్ స్కీమ్, 2018లో ప్రవేశపెట్టిన పోషణ అభియాన్, 2021లో ప్రారంభమైన పోషణ 2.0 వంటి కార్యక్రమాలు పిల్లల, గర్భిణీ స్త్రీల, వృద్ధుల పోషక భద్రతకు సహకరించాయి. ఈ చర్యల వల్ల కొంతవరకు మెరుగుదల ఉన్నా, ఇంకా ప్రతి మూడు పిల్లల్లో ఒకరు పోషకాహార లోపంతో ఉన్నారు. ప్రపంచ వ్యాప్తంగా "సుస్థిర ఆహార వ్యవస్థ" అనే భావన ప్రాముఖ్యం పొందుతోంది. భవిష్యత్ తరాలకు సరిపడా ఆహారం అందేలా పర్యావరణానికి నష్టం కలగకుండా ఉత్పత్తి చేయడం దీని ప్రధాన లక్ష్యం. దీనిలో భాగంగా భారతదేశం సేంద్రియ వ్యవసాయం, చిరుధాన్యాల ఉత్పత్తి, నీటి సంరక్షణ, వ్యర్థాల పునర్వినియోగం వంటి పద్ధతులను ప్రోత్సహిస్తోంది. 2023ను ఐక్యరాజ్య సమితి "అంతర్జాతీయ మిల్లెట్ సంవత్సరం"గా ప్రకటించడం ద్వారా చిరుధాన్యాల ప్రాధాన్యం ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపును పొందింది. రాగి, జొన్న, కొర్ర వంటి చిరుధాన్యాలు రక్తంలో చక్కెర నియంత్రణకు, జీర్ణక్రియకు, రోగనిరోధకశక్తి పెరుగుదలకు ఎంతో ఉపకరిస్తాయి. జాతీయ ఆహార దినోత్సవం సందర్భంగా ప్రజలు తమ ఆహార అలవాట్లను సమీక్షించు కోవాలి. తినే ఆహారం శరీరానికి ఎంత ఉపయోగ పడుతుందో తెలుసుకోవాలి. తల్లిదండ్రులు పిల్లలలో పోషకాహారం ప్రాధాన్యాన్ని చిన్నప్పటి నుంచే అలవాటు చేయాలి. పాఠశాలలు, కళాశాలలు ఈ దిశగా ఆహార విద్యను భాగంగా చేర్చాలి. ఫాస్ట్ ఫుడ్‌కు బదులు సహజ ధాన్యాలు, పండ్లు, కూరగాయలు, పాలు, పప్పు దినుసులు ఎక్కువగా తీసుకోవడం అలవాటు చేయాలి. మన దేశంలో "ఆహారం అన్నదానం" అనే భావన శతాబ్దాల చరిత్ర కలిగినది. తినడం పట్ల కృతజ్ఞత భావం, ఆహారాన్ని పంచడం పట్ల మనసులో ఉన్న మనోభావం మన సంస్కృతిలో అంతర్లీనంగా ఉంటుంది. అదే ఆత్మను ఈ దినోత్సవం మళ్లీ మేలుకొల్పుతుంది.ఆరోగ్యకరమైన ఆహారం అంటే ఖరీదైనది కాదు ం సమతుల్యమైనది, సహజమైనది, స్వచ్ఛమైనదే ఆరోగ్యమయమైనది. మన శరీరం అవసరానికి మించి తినకపోవడం, తినే సమయాన్ని క్రమబద్ధంగా ఉంచడం కూడా ఆరోగ్యానికి మేలే. అక్టోబర్ 24న జరుపుకునే జాతీయ ఆహార దినోత్సవం మనందరినీ ఒక సత్యం వైపు దృష్టి సారింపజేస్తుంది ం మన ఆహారమే మన ఆరోగ్యం, మన ఆరోగ్యమే మన దేశం యొక్క సంపద. సరైన ఆహారం తీసుకోవడం అంటే మన జీవన ప్రమాణాన్ని మెరుగు పరచడమే. ప్రతి మనిషి ఆహారంపై అవగాహన పెంచుకుంటేనే ఆరోగ్యవంతమైన భారతదేశం నిర్మాణం సాధ్యమవుతుంది. ఆహారాన్ని పూజించే భారతీయ సంస్కృతిలో ఈ దినోత్సవం ఒక పునర్జీవనం లాంటిదని చెప్పవచ్చు. పోషక ఆహారం – పరిపూర్ణ ఆరోగ్యం, అదే జాతీయ ఆహార దినోత్సవం నిజమైన సందేశం.

# జర్నలిస్టులకు ఆదర్శం జిఎస్ వరదాచారి



వయోధిక పాత్రికేయులు, వయోధిక పాత్రికేయ సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు, జి. ఎస్. (గోవర్ధన సుందర) వరదాచారి నిబద్ధత కలిగిన జర్నలిస్టు, ఎందరో గ్రామీణ జర్నలిస్టులకు మార్గ నిర్దేశనం చేశారు. చాలా మంది జర్నలిస్టులకు దిక్కూ, దిక్సూచి. వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్, హౌసింగ్ సొసైటీ , ఫిలిం క్రిటిక్స్ అసోసియేషన్ తో పాటు తెలుగు యూని వర్సిటీలో కూడా తన సేవలను అందించారు. జి.ఎస్. వరదాచారి సీనియర్ తెలుగు భాషా సినీ విమర్శకుడు, పాత్రికే యులు.1988లో పదవీ విరమణ చేసే వరకు ఆంధ్రభూమి పత్రికకు సహ సంపాదకుడిగా ఉన్నారు. వరదాచారి 1932, అక్టోబరు 24న నిజామాబాదు జిల్లాలోని ఆర్మూరులో జన్మించారు. నిజాం పాలనలో బాల్యమంతా గడిపిన వరదాచారి, ఉస్మానియా విశ్వ విద్యాలయం లో డిగ్రీ, పి.జి. డిప్లమా ఇన్ జర్నలిజం చదివారు. తరువాత కొంతకాలం 'ది హిందూ' పత్రికలో ఇంటర్న్‌షిప్ చేశారు. 'కృష్ణా పత్రిక'ను తొలిసారిగా చదివిన వరదాచారి ఆ పత్రికకు పాఠకులుగా మారి, 1948లో ఆంధ్ర జనత పత్రికతో తన జర్నలిజం వృత్తిని ప్రారంభించారు. జర్నలిజం డిగ్రీతో ప్రవేశించిన అతికొద్ది మంది జర్నలిస్టులలో వరదాచారి ఒకరు. నాన్ ముల్కీ సంఘటనలు, ఆంధ్రప్రదేశ్ అవతరణ తరువాత జరిగిన చరిత్రకు ప్రత్యక్ష సాక్షిగా ఉన్న వరదాచారి రాసిన సంపాదక లేఖగా పంపిన 'స్వతంత్ర' అనే రచనను పత్రిక వ్యాసం రూపంలో ప్రచురించింది. అదే ఆయన తొలివ్యాసం. ఆంధ్రభూమి, ఈనాడు పత్రికల్లో జర్నలిస్టుగా పని చేశారు. తెలుగు భాషోద్యమ సమాఖ్య ఉపాధ్యక్షుడిగా ప్రభుత్వంలో తెలుగు భాష వినియోగం కోసం పోరాడారు. తెలుగు విశ్వ విద్యాలయంలో జర్నలిజం విద్యార్థులకు పాఠాలు బోధించారు. పాత్రికేయ రంగంలో తెలుగు విశ్వ విద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. పత్రకార్ శిరోమణి బిరుదు (మొట్ట మొదటి హిందీ పత్రిక ఉదంత మార్తాండ్ 150వ వార్షికోత్సవం సందర్భంగా 1976, నవంబరు 26న కోల్‌కతాలో జరిగిన సర్వ భాష పత్రకార్ సమ్మేళనంలో), దాసరి గోల్డ్ మెడల్ ఉత్తమ ఫిల్మ్ జర్నలిస్ట్, (1986), పత్రికా రచనాచార్య బిరుదు (అక్టోబర్ 24, 1992న షష్టిపూర్తి కార్యక్రమంలో కిన్నెర సంస్థ), తెలుగు విశ్వవిద్యాలయం జర్నలిజంలో ప్రతిభా పురస్కారం (1999), ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి ఉత్తమ జర్నలిస్ట్‌గా విఆర్ నార్ల జీవన సాఫల్య పురస్కారం – 2005, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి ఉగాది పురస్కారం (2006), తెలుగు విశ్వ విద్యాలయం గౌరవ పురస్కారం (26 ఫిబ్రవరి 2007) అందుకున్నారు. 1956 జూన్ నుండి – 1961 మార్చి వరకు ఆంధ్ర జనత పత్రికలో అసిస్టెంట్ ఎడిటర్ గా, 1961నుండి 1982 వరకు ఆంధ్రభూమి దినపత్రికలో... న్యూస్ ఎడిటర్ గా విశ్రాంతులు (చాలాకాలం 'ఆయనే ఆంధ్రభూమి, ఆంధ్రభూమే ఆయన' అనే పేరు ఉండేది), 1983 నవంబర్ 21నుండి 1988 డిసెంబర్ 26 వరకు ఈనాడు దినపత్రిక ఉప సంపాదకులుగా,1963-64 జర్నలిస్టుల సహకార గృహ నిర్మాణ సంఘం అధ్యక్షుడుగా, 1964-1966 ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ ప్రధాన కార్యదర్శిగా, 1980-1981 అధ్యక్షులుగా, 1980-81 ప్రెస్ క్లబ్ స్థాపక కార్యదర్శిగా, 1975-78 ఎ.పి. సినీగోయర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, 1977 నుంచి. జర్నలిస్ట్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా, రచన జర్నలిజం కళాశాల నిర్వహణ మండలి సభ్యత్వం కలిగి, 23 డిసెంబర్ 1988 డిసెంబర్ 23 నుండి సుదీర్ఘ కాలం తెలుగు విశ్వ విద్యాలయంలో జర్నలిజంలో విజిటింగ్ ప్రొఫెసర్ గా పని చేశారు. రాష్ట్ర ప్రభుత్వ చలన చిత్ర సబ్సిడీ కమిటీ ఉన్నంత కాలం (1976-78) సభ్యత్వం,. జాతీయ చలన చిత్రాభివృద్ధి సంస్థ వారి స్క్రిప్టు కమిటీ సభ్యత్వం, తెలుగు అకాడమీ వారి పరిపాలనా న్యాయ పదకోశం – సలహా సంఘ సభ్యత్వం – 1981 రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సాంస్కృతిక వ్యవహారాల రాష్ట్ర సలహా మండలి సభ్యత్వం 1981. ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ సభ్యత్వం – 1999-2001 నందీ చలన చిత్రాల అవార్డుల కమిటీ సభ్యత్వం కలిగి ఉన్నారు. ఇలాగేనా రాయడం, దిద్దుబాటు , నార్ల వెంకటేశ్వరరావు , మన పాత్రికేయ వెలుగులు, జ్ఞాపకాల వరద, నూరేళ్ళ పత్రికా రచన, తెలుగు పత్రికల పుట్టుక ... తదితర రచనలతో పాటు జర్నలిజం కోర్సు పుస్తకాలు కూడా రాశారు. ఇందిరాగాంధీ ఓపెన్ యూనివర్సిటీ పి.జి.డిప్లొమా విద్యార్థుల కోసం భారత రాజ్యాంగం– డా. బి.ఆర్. అంబేద్కర్, పాఠ్యాంశం, సార్వత్రిక విశ్వ విద్యాలయం వారికోసం పత్రికా చట్టాలు పాఠ్యాంశం రాశారు. అనేక పుస్తకాలకు సంపాదక మండలి సభ్యులుగా (పత్రికా పదకోశం) ఉన్నారు. రేడియో టీవీలలో అనేక ప్రసంగాలు, చర్చా గోష్ఠులు, తదితర కార్యక్రమాలతో బాటు పొలికేక, ప్రజాతంత్ర, తరుణ, కిరీటి వంటి తెలుగు పత్రికలలో, స్టైలెన్ ఇంగ్లీషు దిన పత్రికలో సినిమా శీర్షిక నిర్వహించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం, తిరుపతి మహిళా విశ్వ విద్యాలయం, కాకతీయ విశ్వవిద్యాలయం, జర్నలిజం బోర్డ్ ఆఫ్ స్టడీస్ సభ్యత్వం కలిగి ఉన్నారు. నిజాన్ని నిర్భయంగా చెప్పటం ఆయన నైజం. తెలుగు దినపత్రికల్లో వస్తున్న భాషా దోషాలను, సంపాదకీయాల్లో దొర్లే గుణదోషాలను ఎత్తి చూపే ఒక శీర్షికను దిద్దుబాటు పేరుతో ఎంవిఆర్ శాస్త్రి సంపాదకత్వంలో నిర్వహించగా, ఆయన నాలుకకు పదును ఎక్కువ కాగా, తమ కలానికీ ఉన్న పదును ఎలాంటిదో చూపారు. 2022 నవంబర్ 3న వరదాచారి ఈ లోకాన్ని వదిలి వెళ్లారు. వరదాచారికి హర్ష, శ్రీవాత్సవ ఇద్దరు కుమారులు, శుభ, సౌమ్య ఇద్దరు కుమార్తెలు. ధర్మపురి క్షేత్ర వైష్ణవ కుటుంబీకులు సరోజనను వివాహం చేసుకున్న వరదాచారి, తన కుమారునికి మళ్ళీ అదే కుటుంబ సంబంధం అమ్మాయిని కోడలుగా చేసుకోవడం ద్వారా క్షేత్రంతో విడదీయని సంబంధ బాంధవ్యాలు ఏర్పడ్డాయి. అలా సీనియర్ జర్నలిస్ట్ రామచంద్ర మూర్తి ద్వారా వరదాచారిని కలుసుకునే భాగ్యం పురాకృత సుకృతంగా నేను భావిస్తాను.

# సేవా నిరతికి ప్రతిరూపం



కెప్టెన్ లక్ష్మీ సెహగల్ (అక్టోబర్ 24, 1914... జూలై 23, 2012) ప్రముఖ సంఘ సేవకురాలు, రాజ్యసభ సభ్యురాలు. ఆమె భారత రాష్ట్రపతి పదవికి పోటీ చేసిన తొలి మహిళ. ఆమె తండ్రి స్వామినాథన్ మద్రాసులో ప్రముఖ న్యాయవాది. ఆమె బ్రిటిష్ ఇండియాలోని మలబార్, మద్రాస్ ప్రెసిడెన్సీలో 1914 అక్టోబర్ 24న జన్మించారు. ఆమె తండ్రి స్వామి నాథన్, తల్లి అమ్ముకుట్టి/ అమ్ము. తల్లి ఎ.వి.అమ్ము కుట్టి సామాజిక సేవా కార్యకర్త. చిన్నతనం లోనే సెహగల్ విదేశీ వస్తు బహిష్కరణ, మద్య నిషేధం వంటి జాతీయ పోరాటాలలో పాల్గొన్నారు. 1938 లో మద్రాసు వైద్య కళాశాలలో ఎం.బి., బి.ఎస్. గైనకాలజీ పూర్తయిన తరువాత 1940లో సింగపూర్ వెళ్లడానికి ముందు చెన్నైలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్‌గా పని చేశారు. అక్కడ భారతీయ నిరుపేదల వాడలో వైద్యశాల స్థాపించి, స్థానికంగా ఉన్న భారతీయ కార్మికులకు సేవలందించారు. అక్కడ ఆమె ఉన్న సమయంలో, భారత జాతీయ సైన్యం సభ్యులను కలిసే అవకాశం లభించింది. భారత స్వాతంత్ర్య పోరాటంలో చురుకైన పాత్ర పోషించడం ప్రారంభించారు. ఆమె 1941లో ప్రముఖ స్వాతంత్ర్య సమరయ యోధుడు రాష్ బెహారీ బోస్ ఏర్పాటు చేసిన ఇండియన్ ఇండిపెండెన్స్ లీగ్‌లో చేరారు. 1943 లో సుభాష్ చంద్రబోస్ సింగపూర్ వచ్చినప్పుడు భారత స్వాతంత్ర్యం కోసం పోరాడటానికి ఒక మహిళా రెజిమెంట్ ప్రారంభించడం గురించి మాట్లాడారు. ఆ సమయంలో లక్ష్మీ సెహగల్ సుభాష్ తో సమావేశ మయ్యారు. నేతాజీ నుండి 'రాణి ఆఫ్ ఝాన్సీ' రెజిమెంట్‌ను స్థాపించడానికి ఆదేశాన్ని పొందారు. ఆయన స్థాపించిన ఇండియన్ నేషనల్ ఆర్మీ ఆధ్వర్యంలోని ఝాన్సీ రెజిమెంట్ కు ప్రాతినిధ్యం వహించారు. అలా ఆమె కెప్టెన్ లక్ష్మిగా మారి సేవలు అందించారు. డాక్టర్‌గా వైద్య సేవలు కూడా అంద జేశారు. ఆమెను 1945 లో బ్రిటిష్ సైన్యం అరెస్టు చేసింది. 1946 వరకు బర్మాలో ఉంచింది. ఆ తర్వాత ఆమెను ఇండియన్ నేషనల్ ఆర్మీ ట్రయల్స్ జరుగుతున్న సమయం లోనే ఇండియాకు పంపించారు. లక్ష్మీ సెహగల్ 1947లో లాహోర్ కు చెందిన కర్నల్ ప్రేమ్ కుమార్ సెహగల్ ను లాహోర్‌లో వివాహం చేసుకొని కాన్పూర్ లో స్థిరపడి కాన్పూర్ ప్రజలకు వైద్య సేవలందించారు. స్వాతంత్ర్యా నంతరం ఆల్ ఇండియా డెమొక్రటిక్ ఉమెన్స్ అసోషియేషన్ (ఐద్వా) ఉపాధ్యక్షు రాలిగా వివిధ స్థాయిలలో సమాజ సేవకు అంకిత మయ్యారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత, 1971లో లక్ష్మీ సెహగల్ కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్)... సిపిఎంలో చేరిన ఆమె జీవితాంతం వరకు క్రియాశీలక సభ్యురాలిగా కొనసాగారు. 1971లో, సీపీఎం పక్షాన లక్ష్మీ సెహగల్ రాజ్యసభ సభ్యురాలిగా ఎన్నికయ్యారు. బంగ్లాదేశ్ సంక్షోభ సమయంలో, ఆమె బంగ్లాదేశ్ నుండి భారత దేశానికి వచ్చిన శరణార్థుల సంరక్షణలో సహాయ పడ్డారు. 1981లో ఏర్పాటైన ఆల్ ఇండియా డెమోక్రటిక్ ఉమెన్స్ అసోసియేషన్ వ్యవస్థాపకుల్లో ఆమె కూడా ఒకరు. అక్టోబరు %శ్రీ%984లో, శ్రీమతి ఇందిరా గాంధీ హత్య నేపథ్యంలో నగరంలో సిక్కు వ్యతిరేక అల్లర్లు చెలరేగినప్పుడు, ఆమె సిక్కు కుటుంబాలకు రక్షణగా నిలిచారు. తన ఆసుపత్రి సమీపంలో ఉన్న దుకాణాలకు, దుకాణదారులకు హాని జరగనివ్వలేదు. 1984 లో, గ్యాస్ విషాదం తర్వాత ఆమె వైద్య బృందంతో భోపాల్‌కు వెళ్లి సేవలు అందించారు. 1998లో ఆమెకు పద్మ విభూషణ్ పురస్కారం ప్రదానం చేయబడింది. 2002 లో జరిగిన రాష్ట్రపతి ఎన్నికల్లో ఎపిజే అబ్దుల్ కలాంకు వ్యతి రేకంగా వామపక్షాల మద్దతుతో వామపక్షాల అభ్యర్థిగా బరిలోకి దిగారు. అయితే కలాం ఎన్నికల్లో విజయం సాధించారు. సామ్యవాదం, సామ్రాజ్య వాద వ్యతిరేకత, సమానత్వం, లౌకికవాదం, సామాజిక న్యాయం, మహిళా సాధికారత వంటి ఆదర్శాలకు ఆమె జీవితాంతం కట్టుబడి ఉన్నారు. 97 సంవత్సరాల వయసులో లక్ష్మీ సెహగల్ 2012, జూలై 23న కాన్పూర్‌లో మరణించారు. ఆమె మృతదేహాన్ని కాన్పూర్ మెడికల్ కాలేజీకి దానం చేశారు.

## 42 శాతంతో ఏం ప్రయోజనం?

స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42% కాదు 50% ఇచ్చినా మళ్లీ ఈయన గెలిచాక అయ్యా అంటూ రెడ్డి దగ్గరకే పోవాలి. అసెంబ్లీ, పార్లమెంట్ మొత్తం అగ్రవర్ణాలు ఆక్రమించుకొని బీసీలకు గ్రామ పంచాయతీ లెవెల్లో 42% ఇస్తే ఏంది 50% ఇస్తే ఏంది? 50% పైన ఉన్న బీసీలు గ్రామ పంచాయతీల్లో ఉండాలి, 10% కూడా లేని అగ్రవర్ణాలు అసెంబ్లీ, పార్లమెంట్లో ఉండాలి. బీసీలు ఎప్పుడైతే రెడ్లకు, దొరలకు జై కొట్టడం, జోకడం ఆపి ఆలోచించడం మొదలు పెడతారో అప్పుడే బీసీలు సామాజికంగా, రాజకీయంగా ముందుంటారు. మా రెడ్డి దొర ఇంతా, మా రెడ్డి సాబ్ అంతా అని ఆకాశానికి ఎత్తడం ఆపి అసలు మా జనాభా ఎంత, మాకు రావలసిన వాటా ఎంత అని ఆలోచించి అడగడం మొదలు పెట్టండి. ఇప్పుడూ బీసీలకు ఇచ్చే 42% వాటాకు కూడా రెడ్డి, దొరనే అడ్డుపడుతున్నాడు అని బీసీ సమాజం తెల్సుకోవాలి. జోకుడుతనం బంజేసుకోండి, ఆలోచించే తత్వం, ప్రశ్నించే తత్వం అలవాటు చేసుకోండి. జోకుడు రాజకీయాలు ఎప్పుడూ నిన్ను ఒకడి కింద బానిసగానే ఉంచుతాయి. 50% ఉన్న మనల్ని 10% లేని వాళ్లు తరాలుగా మనల్ని పాలించడం ఏంది? మనకు రాజ్యం కావాలి మనకు మన వాటా కావాలి అని చదువుకున్న వాడిగా ఎప్పుడైతే ఆలో చిస్తావో అప్పుడే అసలైన ఉద్యమం. మనకు కావాల్సింది చట్టసభలో మన వాటా. అసెంబ్లీ, పార్లమెంట్‌లో మా వాటా ఎంత? అని ప్రశ్నించిన నాడు అసలైన బీసీ ఉద్యమం మొదలవుతుంది. బీసీల సామాజిక, విద్యా, ఆర్థిక, రాజకీయ స్థితుల్లో గత 77 ఏండ్లుగా ఆశించిన మార్పు జరగలేదు. ఇప్పుడు తాజాగా తెలంగాణలో స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పన అంశం తెరమీదికి వచ్చింది. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆర్డినెన్స్ ద్వారా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు కావడం దాదాపు అసంభవం. ఎట్టి పరిస్థితుల్లోనూ మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించకూడదని చట్టం చెబుతోంది. 2019 ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీలకు 26.19 శాతం, బీసీలకు 23 శాతం రిజర్వేషన్లను అమలు పరిచారు. ఇప్పుడు బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచాలని తీర్మానించారు. 50 శాతానికి మించి రిజర్వేషన్లు ఇవ్వడానికి వీల్లేదని చట్టం కరాఖండిగా చెబుతూ ఉంటే ఆర్డినెన్స్ ద్వారా అమలు చేస్తామని బీసీలను మభ్య పెడుతున్నారు. నిజానికి ఈ ఆర్డినెన్స్ జారీ చేయడానికి కూడా రాజ్యాంగం ఒప్పుకోదు. ఎందుకంటే ఏదైనా అంశం రాష్ట్రపతి పరిశీలనలో ఉన్నట్లయితే అదే అంశంపై గవర్నర్ ఆర్డినెన్స్ జారీ చేయడానికి వీల్లేదని చట్టం చెబుతున్నది. ఇప్పటి వరకు ఒక్క తమిళనాడు మినహా ఏ రాష్ట్రంలోనూ రిజర్వేషన్లు 50 శాతానికి మించి అమలు కావడం లేదు. ఇటీవల ఝార?ండ్ రాష్ట్రం పెంచడానికి ప్రయత్నిస్తే కూడా దానికి అనుమతి లభించలేదు.

# వీధి కుక్కల నియంత్రణకు చర్యలేవి.?

**వీధి కుక్కలకు వింతరోగాలు...పట్టించుకోని అధికారులు.**

**కొల్చారం,అక్టోబర్ 23 (సూర్యరేఖ)** కొల్చారం మండలంలోని అన్ని గ్రామాల్లో వింత రోగంతో సంచరిస్తున్నాయి.కుక్కల గురించి పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోని వైనం..పగలు,రాత్రి గుంపులు గుంపులుగా తిరుగుతూ కుక్కలు,పిల్లలు,వృద్ధులు, పశువుల పైన దాడులు భయాందోళనలో మండల ప్రజలు. మండలంలోని పలు గ్రామాల్లో వీధి కుక్కల సంఖ్య రోజుకి విపరీతంగా పెరిగి స్థానికులకు భయాందోళనకు గురిచేస్తుంది అని ప్రజలు వాపోతు న్నారు.ఈ క్రమంలో వీధి కుక్కల నియంత్రణకు చర్యలు ఏవి అని గ్రామస్తులు అధికారులు ప్రశ్నిస్తున్నారు.పగలు రాత్రి అనే తేడా లేకుండా వీధిలో ఇండ్ల ముందు పాఠశాలలు అంగన్వాడి భవనాల ముందు గుంపులు గుంపులుగా తిరు గుతూ ఆందోళనకు గురిచేస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు. గ్రామంలో సంచరించే అన్ని కుక్కలకు వింత రోగం సోకినట్లు గ్రామస్తులు తెలిపారు.గతంలో వింత రోగానికి గురైన కుక్కలు చాలా మంది పైన దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటనలు ఇదివరకే చూసామన్నారు.పిల్లలు వృద్ధులు పాదాచారులపై కూడా దాడి చేసి గాయపరిచాయని అన్నారు.మనుషుల పైన కాకుండా పశు



వులు,కోళ్ళు,మూగజీవులను సైతం గాయపరిచాయని మండల ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

**-పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల వద్ద కుక్కల స్వైర విహారం..**

పాఠశాలలో అంగన్వాడీ కేంద్రాల వద్ద కుక్కలు తిరుగుతుండడం తల్లిదండ్రుల్లో ఆందోళన కలిగిస్తుందని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.వీధి కుక్కలకు సోకిన వ్యాధిని నియంత్రించేందుకు పశువైద్య, పంచాయితీ అధికారులు, కార్యదర్శిలు సంయుక్త చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. అవసరమైతే కుక్కల నిర్బంధటీకాల కార్యక్రమాలు నిర్వహించాలని కోరుతున్నారు.ఒకవేళ సమస్య తక్షణమే పరిష్కరించక పోతే పెద్ద ప్రమాదాలు జరగవచ్చని అన్నారు.కావున వీధి కుక్కలకు వింత రోగాలు నియంత్రించేందుకు తక్షణమే తగుచర్యలు చేపట్టాలని మండల ప్రజలు అధికారులను డిమాండ్ చేస్తున్నారు.

# ఛట్ పూజాకు అమర్ సింగ్ ను ఆహ్వానించిన ఛట్ పూజానిర్వాహకులు





**నాంపల్లి,హైద్రాబాద్,అక్టోబర్23(సూర్యరేఖ)** హైదరాబాద్ లోని లంగర్ హౌస్ ప్రాంతంలో గల తపోవనం పార్క్ లో ఛట్ పూజా సమితి ఆధ్వర్యంలో 27అక్టోబర్,సోమవారం సాయంత్రం 4 నుండి7గంటల వరకు మరుసటి 28అక్టోబర్ మంగళవారం ఉదయం 4 నుండి ఉదయం 7వరకు రెండు రోజుల పటు ఛట్ పూజ మహోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతోందని ఛత్ పూజా సమితి అధ్యక్షుడు ప్రేమ్ కుమార్ ఓ ప్రకటనలు తెలిపారు.ఈ ఛట్ పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ కార్వాన్ నియోజకవర్గం ఇంచార్జ్ అమర్ సింగ్ ను,లంగర్ హౌస్ పోలీస్ ఇన్స్పెక్టర్,లను మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సత్కారించి ఆహ్వాన పత్రికలను అందజేయడం జరిగిందని తెలిపారు.ఛట్ పూజ సమితి అధ్యక్షుడు ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ...ఈ కార్యక్రమానికి రాష్ట్రంతో పాటు వివిధ రాష్ట్రాల నుండి భక్తులు పాల్గొంటారని కార్యక్రమం సమితి సభ్యుల సహాయ సహకారాలతో ఛట్ పూజ ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు.

# సూర్యనగర్-బాంక్ కాలనీ,ల ప్రధాన రహదారులకు బీటి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్,అక్టోబర్23(సూర్యరేఖ)** మల్లాపూర్ డివిజన్ పరిధిలో రూ.60 లక్షలతో సూర్యనగర్ కాలనీ,బాంక్ కాలనీ ప్రధాన రహదారి బీటీ రోడ్డు కార్పెటింగ్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గురువారం స్థానిక కార్పొరేటర్,తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మల్లాపూర్ డివిజన్ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు వెల్లడించారు.మల్లాపూర్ డివిజన్ ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తున్నట్లు వెల్లడించారు. శంకుస్థాపన కార్యక్రమంలో జివెచ్ఎంసి కాప్రా సర్కిల్ డిఈ.రూపా ఏఈ.శ్రవంతి,వర్క్ ఇన్స్పెక్టర్ రామారావు సూర్యనాగర్ కాలనీ అధ్యక్షుడు కోతి యాదగిరిగౌడ్,బాంక్ కాలనీ అధ్యక్షుడు జెట్టంగి రవి యాదవ్,స్థానిక కాలనీ వాసులు పద్మరెడ్డి, అంజయ్య,ప్రభాకర్ రెడ్డి,నాగేశ్వర్ రావు,చిన్న, రవీందర్ రెడ్డి,పవన్ తదితరులతో పాటు స్థానిక నాయకులు బోదసు లక్ష్మీనారాయణ,చిగుళ్ల శ్రీనివాస్,తండా వాసుగౌడ్ తిగుళ్ల శ్రీనివాస్ గౌడ్, దయాకర్ రెడ్డి,అల్లాడి కృష్ణ యాదవ్,పీరునాయక్, జబ్బార్ వెంకటచారి తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఉచిత మెగా వైద్య శిబిరం..




**నిజాంపేట,అక్టోబర్23(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని వంజరి సంఘంలో గురువారం ప్రముఖ సంఘ సేవకులు లీలా గ్రూప్ చైర్మన్ మీనాక్షి డాక్టర్ మోహన్ నాయక్,ల ఆధ్వర్యంలో రెండవ రోజు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని కొనసాగించారు. గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులను అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గ్రామంలో రెండవ రోజు వైద్య శిబిరానికి గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పెద్ద పరీక్షలు చేయించుకున్నారని తెలిపారు.ఈ వైద్య శిబిరంలో ప్రజల నుండి అపూర్వ స్పందన వస్తుందని,మూడోరోజు కూడా వైద్య శిబిరాన్ని కొనసాగిస్తూ ప్రజలకు సేవలందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కొమ్మట బాబు,రాజునాయక్,ధనరాజ్ నాయక్,బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు చీరలు,బట్టలు పంపిణీ చేసిన మిత్రకృష్ణ..



**నాంపల్లి,హైద్రాబాద్,అక్టోబర్23(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమైన పండుగల్లో భాగమైన బతుకమ్మ,దసర,దీపావళి పర్వదినాలను పురష్కరించుకుని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత,కార్వాన్ నియోజకవర్గం కాంటెస్టేడ్ ఎమ్మెల్యే, ఎస్సీ సెల్ మాజీ చైర్మన్ మిత్రకృష్ణ,యువ నాయకులు అభిషేక్ మిత్రి,లు వారి నివాస కార్యాలయం వద్ద మున్సిపల్ పారిశుద్య కార్మికులకు బట్టలు,చీరలతో పాటు కానుకలను అందజేసి కార్మికుల ఆశిర్వచనాలు పొందారు.ఈ సందర్బంగా మిత్రకృష్ణ మాట్లాడుతూ.. పేదల సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి ధ్యేయంమని అన్నారు. నాయకులు, కార్యకర్తలే నా బలమన్నారు.రేవంత్ రెడ్డి ప్రభూత్వం పేద,బడుగు,బలహీన వర్గాలకు రైతులకు వికలాంగులకు వితంతువులకు, పేదింటి ఆడ పడుచులకు మేలుచేయ్యాలన్నదే తమ లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉమేష్ మహేష్కర్ తదితరులు పాల్గొన్నారు.

## సదర్ వేడుకల్లో సందడి చేసిన నవరతన్ ఇండోరియా..





**నాంపల్లి,హైద్రాబాద్, అక్టోబర్ 23 (సూర్య రేఖ)** సదర్ పండుగ వేడుకలను రహీంపూర్ ప్రాంతంలో కుమార్ యాదవ్,అశోక్ యాదవ్,ల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. కర్రలు పట్టుకుని బృందాలుగా చేరిన యువ కులు ఉత్సాహాభరితమైన డప్పుల మోతకు నృత్యం చేశారు. రంగురంగుల పూలతో అలంకరించిన ఎద్దులను ముందుంచిన వేడుకలతో కళకళలా డాయి.కొందరు యువకులు ఎద్దుపైనే నిలబడి నృత్యం చేసి అందరి దృష్టిని ఆకర్షించారు.ఈ వేడుకల్లో పరశురామ్ సేవా మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు నవరతన్ ఇండోరియా,లోకేష్ ఇండోరియాలు పాల్గొని సందడి చేసారు.ఈ సందర్బంగా నవరతన్ మాట్లాడుతూ...సదర్ సందర్భంగా ఎద్దుకు పూజ చేసి ఇంట్లోకి అనుమతించడం శుభమని యాదవులు నమ్ముతారని అన్నారు.

## రాఘవేంద్రనగర్ లో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,అక్టోబర్ 23 (సూర్యరేఖ)** నాచారం డివిజన్ పరిధిలోని రాఘవేంద్రనగర్ లో రూ.10లక్షలతో నిర్మిస్తున్న భూగర్భడ్రైనేజీ పనులను ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి,స్థానిక కార్పొరేటర్ శాంతిసాయి జెన్ శేఖర్,తో కలిసి గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ...నాచారం డివిజన్ పరిధిలో దాదాపు 80 శాతం వరకు పనులను పూర్తి చేశామని తెలిపారు.నాచారం ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను సంబంధిత అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తున్నట్లు వెల్లడించారు. కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ మాట్లాడుతూ... భూగర్భ డ్రైనేజీ పనులు పూర్తయిన వెంటనే సీసీ రోడ్ల పనులను పూర్తి చేస్తామని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో తాము ముందున్నట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా కాలనీవాసులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్,లను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తరలించేటప్పుడు నాణ్యత ప్రమాణాలను పాటించాలి




కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన తహసిల్దార్ శ్రీనివాస్

**నిజాంపేట,అక్టోబర్23(సూర్యరేఖ)** మండల పరిధిలోని నందిగామ,చల్మెడ గ్రామాలలో గురువారం రామాయంపేట ప్రాథమిక సహకార సంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాలకు తరలించేటప్పుడు నాణ్యత ప్రమాణాలను పాటించాలని దళాలను నమ్మి మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సెక్రెటరీ జ్యోతి ఏఈఓరమ్య కాంగ్రెస్ నాయకులు చల్మెడ తాజా మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, హృషికేష్ యాదవ్ చందు లింగస్వామి, సిద్దరాములు మల్లారెడ్డి నాగులు వినోద్ బాబు నాగరాజ్ బాజారాజు శ్యాంరెడ్డి, యాదగిరి బొమ్మెన మల్లేశం ఫీల్డ్ అసిస్టెంట్ బిక్షపతి మధు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై అవగాహన పెంచుకోవాలి




రామాయంపేట సిఐ వెంకట్ రాజాగౌడ్

**నిజాంపేట,అక్టోబర్23(సూర్యరేఖ)**రోడ్డు భద్రతపై అవగాహన పెంచుకోవాలని రామాయంపేట సిఐ వెంకటరాజాగౌడ్ అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలో పోలీసు అమరవీరుల సంస్కరణ దినోత్సవం సందర్భంగా గురువారం ఎస్ఐ రాజేష్ ఆధ్వర్యంలో అవగాహన ఆటో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిఐ వెంకటరాజాగౌడ్ మాట్లాడుతూ... పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించామని,ఆటో డ్రైవర్లు తప్పకుండా లైసెన్స్,ఆర్సి,ఇన్సూరెన్స్,కలిగి ఉండాలన్నారు. అలాగే ఆటోలో పరిమితి మించి ప్యాసింజర్ ను ఎక్కించుకోరాదని,మద్యం సేవించి ఆటో నడపవద్దన్నారు. ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖ నియమాలను సూచ తప్పకుండ పాటించాలన్నారు. అనంతరం ఆటో డ్రైవర్లతో గ్రామంలో ప్రధాన వీధుల గుండా ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సుధాకర్,రైటర్ రాజు,కానిస్టేబుల్ నవీన్,విజయ్ రమేష్,హరీష్, ఆటో డ్రైవర్లు,తదితరులు పాల్గొన్నారు.

# కల్చరల్ సెక్రెటరీగా సాల్మన్ రాజ్ ఏకగ్రీవ ఎన్నిక



**మెదక్,అక్టోబర్ 23(సూర్యరేఖ)** మాక్లూర్ డిచ్పల్లి మండలంలోని సీఎంసీలో 38వ గోదావరి డిస్ట్రిక్ చర్చి కౌన్సిల్ ఎన్నికలు ఈనెల అక్టోబర్ 21తేదీన జరిగాయి. ఇందులో మండలంలోని గద్వాల్ క్యాంప్ చర్చి,నిజామాబాద్ రూరల్ మండలంలోని పాల్దా సీఎస్ ఐవెస్లీ చర్చి పాస్టర్ గా విధులు నిర్వహిస్తున్న సాల్మన్ రాజ్ కల్చరల్ సెక్రెటరీగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సాల్మన్ రాజ్ గతంలో మెదక్ జిల్లా కొల్చారం మండలం కోనాపూర్ గ్రామం సిఎస్ఐ చర్చిలో గత కొన్ని సంవత్సరాలు పనిచేశారు. తన మూడేళ్ల పదవీకాలంలో సేవ కార్యక్రమాలను వేగవంతం చేస్తానని సాల్మన్ రాజ్ తెలిపారు.

# బోరబండలో జూబ్లీహిల్స్ బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి గెలుపు కోసం కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు ప్రచారం



**ఉప్పల్,అక్టోబర్ 23(సూర్యరేఖ)** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారం భాగంగా గురువారం బోరబండ ప్రాంతంలో బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డితో కలిసి కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు ఇంటింటికి తిరిగి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బండారు శ్రీవాణివెంకట్రావు మాట్లాడుతూ...బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి ప్రజా సేవకు అంకితభావంతో పనిచేసే నాయకుడు,ప్రజల విశ్వాసం బీజేపీ అభ్యర్థిపైనే ఉందని,ఈ ఉపఎన్నికలో ఘన విజయం సాధించడం ఖాయమని తెలిపారు. లంకల దీపక్ రెడ్డి జూబ్లీహిల్స్ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాడని ప్రజలకు విశ్వాసం ఉందని అన్నారు. లంకల దీపక్ రెడ్డి తో కలిసి చేస్తున్న ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మల్లారెడ్డి,మాజీ అధ్యక్షులు కాంతారావు ఓబీసీ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్,ఉప్పల్ నియోజకవర్గం బిజెపి కన్వీనర్ బాలచందర్,గడ్డం సాయికిరణ్,తిరుపతయ్య,తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గ్యార్మీ ఉత్సవాలకు హాజరైన ఎంపీఆర్



**ఉప్పల్,అక్టోబర్ 23 (సూర్యరేఖ)** నాచారంలోని ఇందిరానగర్ లో జరిగిన గ్యార్మీ ఉత్సవాలకు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి హాజరయ్యారు. నాచారం డివిజన్‌లోని ఇందిరానగర్ లో బుధవారం రాత్రి అంజద్,కుదుస్ ఆధ్వర్యంలో గ్యార్మీ ఉత్సవాలు జరిగాయి. ఈ ఉత్సవాలకు ఎంపీఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంతగౌడ్,వసునూరిప్రకాష్ రెడ్డి, జీ.కృష్ణ రెడ్డి,మెతుకుశ్రీనివాస్ రెడ్డి,నూతనకంటి రాజు,మహేష్ యాదవ్ కృష్ణ యాదవ్, మామిడాల సంతోష్ రెడ్డి,నెమలిసునీల్ రెడ్డి సుధాకర్ రెడ్డి,రమేష్ గౌడ్,శ్రీనివాస్ రెడ్డి,గోలి శ్రీనివాస్ రెడ్డి,బాలరాజ్ అబ్రహాం నాచారం కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఉత్తమ విద్యావేత్త అవార్డు అందుకున్న బీరప్పగారి గాలయ్య



**నాంపల్లి,హైద్రాబాద్,అక్టోబర్23(సూర్యరేఖ)** వైజాగ్ లోని మారియట్ లో మల్లాబ్యూరో ఆఫ్ చైల్డ్ డెవలప్మెంట్,స్కూల్ ఆఫ్ వండర్ కిడ్స్ వారు నిర్వహించిన ఎడ్యుఐకాన్2025 అవార్డ్స్ ప్రధానోత్సవాల్లో వైజాగ్ ఎంపీ గీతం ఇన్స్టిట్యూషన్స్ ప్రెసిడెంట్ ఎం.భరత్,ట్రస్మా ప్రెసిడెంట్ సాదుల మధుసూధన్,నిసా ప్రెసిడెంట్ కులభూషణ్ శర్మల చేతుల మీదుగా తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మెనేజ్మెంట్ అసోసియెషన్ (ట్రస్మా)రాష్ట్ర ప్రతినిధి,విఘ్నేశ్వర ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ బీరప్పగారి గాలయ్య ఉత్తమ విద్యావేత్త అవార్డు,ప్రశంస పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో బీరప్పగారి గాలయ్య మాట్లాడుతూ... జియాగూడ లక్ష్మినరసింహ్మనగర్ ప్రాంతంలో గత38 సమత్సరాలుగా సేవా దృక్పథంతో అలుపెరుగకుండా విద్యార్థులకు విద్యను అందిస్తూ కొనసాగిస్తున్నానని అన్నారు. కృషికి ఫలితంగా అవార్డు రావడం సంతోషంగా ఉందని బీరప్పగారి గాలయ్య తెలిపారు.

## అక్రమంగా నిల్వ చేసిన పిడిఎస్ బియ్యంపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి...



**మెదక్,అక్టోబర్23(సూర్యరేఖ)** మెదక్ మండలంలోని రాజ్‌పల్లి గ్రామానికి సరిహద్దులోని మాల్బారీ ఫార్మ్ హౌస్ లో అక్రమంగా నిల్వ చేసిన 22 పిడిఎస్ బియ్యం సంచులను టాస్క్ ఫోర్స్ అధికారులు గురువారం స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న బియ్యం సంచులను మెదక్ రూరల్ పోలీస్ స్టేషన్ కు తరలించి,తదుపరి చర్యల కోసం కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా మెదక్ టాస్క్ ఫోర్స్ సీఐ కృష్ణమూర్తి మాట్లాడుతూ...జిల్లాలో పిడిఎస్ బియ్యం అక్రమ నిల్వ,రవాణా లేదా విక్రయాలపై ఎవరైనా పాల్పడితే,వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు ఎవరూ పాల్పడరాదని ఇలాంటి ఘటనల గురించి ప్రజలు వెంటనే పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని సూచించారు.

## పత్తి రైతులకు అవగాహన కల్పించిన.. వ్యవసాయ అధికారి రోజా



**కొల్చారం,అక్టోబర్23(సూర్యరేఖ)** కొల్చారం మండలం పైతర గ్రామంలో గురువారం పత్తి రైతులకు కిసాన్ కాపాస్ అప్ గురించి అవగాహన కల్పించడం జరిగింది.పత్తి పండించిన రైతులు తమ పత్తిని సీసీఐకు మద్దతు ధరకు అమ్మాలంటే ముందుగా ప్రతి రైతు వ్యక్తిగతంగా "కపాస్ కిసాన్"అనే మొబైల్ యాప్,ను ప్లేస్టోర్ నుండి డౌన్లోడ్ చేసుకుని తమ మొబైల్ నెంబర్,తో లాగిన్ అవ్వాలని,స్లాట్ బుక్ చేసుకుని,తేదీకి,మిల్లుకు పత్తిని తీసుకుని వెళ్లాలి.స్లాట్ బుక్ చేసుకోకుండా వెళ్తే పత్తి కొనుగోలు చేయుటకు అవకాశం లేదు.పత్తి వేసిన రైతుల ఫోన్ నెంబర్ యాక్టివేషన్ లేనివారు ఫోన్ నెంబర్ అప్డేట్ చేసుకోవడం కోసం మీ సంబంధిత క్లస్టర్ వ్యవసాయ విస్తీర్ణ అధికారుల దగ్గరికి వెళ్లి చేయించుకోవాలి.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారిణి రోజా,రైతులు పాల్గొన్నారు.

## కూతురు వివాహానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆహ్వానించిన కాంగ్రెస్ నేత జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి



**ఉప్పల్,అక్టోబర్23 (సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి కూతురు మేఘనరెడ్డి వివాహం ఈనెల29వ తేదీ సాగర్ రోడ్ లోని బిఎంఆర్ కన్వెన్షన్ లో జరిగే వివాహానికి హాజరుకావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని గురువారం కలిసి వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు.మంత్రిని జనంపల్లి వెంకటేశ్వరరెడ్డి సాదరంగా ఆహ్వానించగా హాజరవుతానని తెలిపారు.పెళ్లికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదిస్తామని ముఖ్యమంత్రి తెలిపినట్లు వెంకటేశ్వర్ రెడ్డి చెప్పారు.

## పత్తి కొనుగోలు కేంద్రాలలో నాణ్యమైన పత్తికి రైతులు సరైన మద్దతు ధర పొందాలి..

జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్





**నారాయణపేట, అక్టోబర్ 23 (సూర్యరేఖ)** నారాయణపేట జిల్లా, ఊట్కూరు మండలం నిడుగుర్తి రైతు వేదికలో పత్తి రైతులకు కపాస్ కిసాన్ యాప్ పై గురువారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రైతులు పత్తిని ఎండబెట్టి తేమ8 నుండి12శాతం మధ్యలో ఉన్న పత్తిని తీసుకొని వెళ్ళాలన్నారు.అత్యధికంగా 8శాతం తేమ ఉంటే,రూ.8110కు అంతకుమించి పెరిగే ఒక్కొక్క శాతానికి రూ.81ధర తగ్గుతుందన్నారు. అలాగే ఏఈ ఓలాగిన్ లో మొబైల్ నెంబరు అప్డేట్ చేసుకోవాలని తెలిపారు.రైతుబంధు లాగిన్ లో రైతు మొబైల్ నెంబరు ఒకటే డైరెక్ట్ గాస్లాట్ బుకింగ్ చేసుకోవచ్చునీ, రైతులకు అమ్మకాలు సులభతరం అయ్యేందుకు ఈ నిర్ణయంతీసుకున్నట్లు ఆమె చెప్పారు.ఈ అవకాశాన్ని రైతులందరూ వినియోగించు కోవాలని కలెక్టర్ కోరారు.సదస్సులో వరి కొనుగోలు గురించి అవగాహన కల్పించడం జరిగింది.ఈసదస్సులో జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్,మండల తహసిల్దార్ చింతరవి మండల వ్యవసాయ అధికారి గణేష్ రెడ్డి,ఎంపీడీవో,వ్యవసాయ విస్తరణ అధికారి ప్రశాంతి,రైతులు పాల్గొన్నారు.

# వ్యవసాయ వర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య ఏడాది పనితీరు అద్భుతం

చిన్న రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా కొత్త వ్యవసాయ విధానం కావాలి..
ప్రొఫెసర్ ఎం.కోదండరాం

ఏటా 5 లక్షల మంది రైతులకు విత్తన పంపిణీ..
ఉపకులపతి జానయ్య

ఉపకులపతి అంటే ఈ విధంగా పని చేయాలి..
ఆకునూరు మురళి

గ్రామీణ ఆర్థిక వ్యవస్థకి వ్యవసాయాన్ని మూలం..
గోరేటి వెంకన్న









**రాజేంద్రనగర్,అక్టోబర్ 23 (సూర్యరేఖ)** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం గురువారం రాజేంద్రనగర్ లోని విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో జరిగింది.ఈ సందర్భంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉపకులపతిగా ఏడాది పూర్తి చేసుకున్న ప్రొఫెసర్ అల్దాస్ జానయ్యని అభినందించారు.ఏడాది ప్రగతి నివేదికను విడుదల చేశారు.వీడియోను ప్రదర్శించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ ఎం.కోదండరాం హాజరయ్యారు.ఏడాది కాలంలో ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య అనేక మంచి కార్యక్రమాలు అమలు చేశారని అభినందించారు. ఇదే స్ఫూర్తితో ముమ్ముందు కూడా మరిన్ని మంచి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.తెలంగాణ ఉద్యమానికి, రైతాంగం వ్యవసాయ రంగానికి విడదీయరాని సంబంధం ఉందని కోదండరాం అన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో ఉండేదన్నారు.స్వరాష్ట్రంలో సన్న,చిన్న కారు రైతాంగాన్ని దృష్టిలో పెట్టుకొని విధానాలు రూపొందించాలని అన్నారు.అనేక సాంప్రదాయ పంటలు కనుమరుగయ్యాయని,మార్కెట్ మాయాజాలంలో రైతాంగం ఇబ్బందులు ఎదుర్కొంటున్నదని కోదండరాం అన్నారు.ఈ నేపథ్యంలో రైతాంగానికి సరైన సూచనలు సలహాలు ఇస్తూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థని గాడిన పెట్టవలసిన గురుతర బాధ్యత వ్యవసాయ విశ్వవిద్యాలయంపై ఉందని కోదండరాం అన్నారు.ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నిరంతర సూచనలు, సలహాలతోనే తాను విశ్వవిద్యాలయాన్ని నడిపిస్తున్నానని జానయ్య తెలిపారు. విశ్వవిద్యాలయ అధికారులు,సిబ్బంది సహకారంతో ఈ ఏడాదిలో అనేక నిర్ణయాలు అమలు చేయగలిగానన్నారు.మేధస్సే పెట్టుబడిగా విశ్వవిద్యాలయ ఖ్యాతిని పెంచడానికి జాతీయ, అంతర్జాతీయ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుంటున్నట్లు వివరించారు.ప్రత్యేక సాయంగా రూ.450 కోట్లు ఇవ్వవలసిందిగా కేంద్ర ఆర్థిక మంత్రికి ప్రతిపాదనలు పంపామన్నారు.ఈ అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు చెప్పారు.తమ ఎంపీల ద్వారా కేంద్రం నుంచి నిధులు రప్పించేందుకు ప్రయత్నం చేస్తామని సీఎం హామీ ఇచ్చారని జానయ్య వివరించారు. అదేవిధంగా నాబార్డు,జైకా వంటి సంస్థల నుంచి 850 కోట్ల సాయం ఇప్పించే ఏర్పాటు చేయవలసిందిగా కూడా ముఖ్యమంత్రిని కోరామని జానయ్య తెలిపారు.ఈ నిధులు వస్తే విశ్వవిద్యాలయానికి 50 ఏళ్లపాటు మంచి భవిష్యత్తు ఉంటుందని జానయ్య ఆశాభావం వ్యక్తం చేశారు.అదేవిధంగా మంత్రి తుమ్మల ఆదేశాల మేరకు రానున్న మూడు ఏళ్లలో ప్రతి ఏటా 5 లక్షల మంది రైతులకు నాణ్యమైన విత్తనం అందించేందుకు ఏర్పాట్లు చేసామన్నారు.ఈ కార్యక్రమానికి వ్యవసాయ శాఖ కూడా సాయం అందించనుందని తెలిపారు.అదేవిధంగా ఈ విద్యా సంవత్సరం నుండి ఉమ్మడి నల్గొండ రంగారెడ్డి,నిజామాబాద్ లో 30సీట్ల చొప్పున మూడు కళాశాలని ప్రారంభిస్తున్నామన్నారు. అలాగే అశ్వరావుపేట వ్యవసాయ కళాశాలలో హార్టికల్చర్ లో బీఎస్సీ, ఎమ్మెస్సీ కోర్సులని 30-40 సీట్లతో వచ్చే ఏడాది ప్రారంభిస్తున్నట్లు చెప్పారు.అలాగే డిజిటల్ అగ్రికల్చర్‌లో ఎంటెక్ కోర్సుని కూడా ప్రారంభిస్తున్నట్లు జానయ్య ప్రకటించారు. విశ్వవిద్యాలయాన్ని పదవ ర్యాంకులోపు తీసుకెళ్లడానికి పునరంకితం అయి పని చేస్తామని జానయ్య పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నమ్మకాన్ని జానయ్య నిలుపుకున్నారని తెలంగాణ విద్యా కమిషన్ చైర్ పర్సన్ ఆకునూరి మురళి అన్నారు. ఉపకులపతి పదవికి అవసరం అయిన అన్ని అర్హతలు సామర్థ్యాలు జానయ్య కున్నాయన్నారు. గత ఏడాది కాలంలో ఆయన అద్భుతాలు సృష్టించారన్నారు.వ్యవసాయ కూలీల పిల్లలకి ప్రత్యేకంగా సీట్లు ఇవ్వడం గొప్ప నిర్ణయమని ఆకునూరి మురళి అన్నారు.విశ్వవిద్యాలయం ఉపకులపతి అంటే ఈ విధంగా ఉండాలని జానయ్య నిరూపించారని కొనియాడారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.జానయ్య ఆధ్వర్యంలో వ్యవసాయ విశ్వవిద్యాలయం మంచి ప్రగతి కనబరుస్తుందని గాయకుడు,కవి ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న అన్నారు. సమాజానికి వెన్నెముక అయిన వ్యవసాయ రంగానికి చేదోడు వాదోడుగా నిరంతరం ఉండాలని ఆయన విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలకి, విద్యార్థులకు సూచించారు.తన ఆట పాటలతో వ్యవసాయ, గ్రామీణ ఆర్థికవ్యవస్థల ప్రాధాన్యాన్ని వివరించారు. బోధన,బోధనేతర సిబ్బంది,విద్యార్థులు,పూర్వ విద్యార్థులు తెలంగాణ ఉద్యమంలో వ్యవసాయ విశ్వవిద్యాలయ పాత్ర,అలాగే ఏడాదిగా జానయ్య పనితీరుని అభినందించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఇ.సి. హెచ్.విద్యాసాగర్, విశ్వవిద్యాలయ అధికారులు ,రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం. గోవర్ధన్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు సంపత్ కుమార్,సాయి కుమార్,సంతోష్ కుమార్ బోధన,బోధనేతర ఉద్యోగ సంఘాల నాయకులు డాక్టర్ పవన్ చంద్రారెడ్డి, శ్రీనివాస్ యాదవ్‌తో పాటు డాక్టర్ వాసుదేవ్,పూర్వ విశ్వవిద్యాలయ అధికారులు బోధన,బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న వారిని సత్కరించారు.

# ఆరెల జంగ్లయ్య యాదవ్ కుటుంబ సభ్యులు అద్వర్యములో ఘనంగా సదర్ ఉత్సవాలు

**నాంపల్లి,హైద్రాబాద్,అక్టోబర్23(సూర్యరేఖ)** దీపావళి మరుసటి రోజు నిర్వహించే సదర్ ఉత్సవాల్లో భాగంగా ఆరెల జంగ్లయ్యయాదవ్ కుటుంబ సభ్యులు అద్వర్యములో డిఫెన్స్ కాలనీ నుండి డీజే సౌండ్,మేళ తాళాలతో భారీ జన సందోహంతో ఊరేగింపుగా నారాయణగూడ సదర్ కు బెయలుదేరడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా కాంగ్రెస్ పార్టీ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఉస్మాన్ అల్ హాజిరి,కార్వాన్ కార్పొరేటర్ స్వామి యాదవ్,గోల్డెన్ మెన్ చిన్నగౌడ్,ధమరాకేష్ యాదవ్,అఖిల భారత యాదవ్ సంఘం లంగర్ హౌస్ అధ్యక్షులు ఆరెల శ్రీశైలం యాదవ్,ఆరెల వెంకటేష్ యాదవ్,లు పాల్గొన్నారు. నిర్వాహకులు అతిధులను శాలువాలతో సత్కరించి,జ్ఞాపికలను అదజేశారు. ఈ సందర్భంగా ఆరెల జంగ్లయ్య యాదవ్ మాట్లాడుతూ...గత 7సంవత్సరాలుగా భారీ ఎత్తున సదర్ ఉత్సవాలు నిర్వహించడం



జారుతోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆరెల చందు యాదవ్,ఆరేల దిలీప్ యాదవ్ ఆరెల కార్తీక్ యాదవ్,ఆరెల రాకేష్ యాదవ్,ఆరెల పవన్ యాదవ్,ఆరెల శివయాదవ్,ఆరెల దయానంద్ యాదవ్,ఎస్.సాయిబాబా యాదవ్ కె.వెంకటేష్ యాదవ్ కె.బాల్రాజ్ యాదవ్ శ్రీరాములు యాదవ్,శ్రీకాంత్ యాదవ్,వివిధ బస్తీల కుల సంఘాల నాయకులు,డిఫెన్స్ కాలనీ



దుర్గామాత దేవాలయం కమిటీ సభ్యులు రక్త మైసమ్మ దేవాలయ కమిటీ సభ్యులు అంధరికి,ఈ కార్యక్రమనికి సహకరించిన మీడియా,వివిధ పార్టీల మిత్రులు ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమనకి విచేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున అందరికి ఆరెల జంగ్లయ్య ధాన్యవాదములు తెలిపారు.

# పోలీస్ సేవలు,సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన





**పోలీసు అమరవీరుల స్మరణార్థం ఓపెన్‌హౌస్**

**మందమర్రి,అక్టోబర్23(సూర్యరేఖ)**శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు ఉపయోగించే సాంకేతిక పరికరాలు,ఆయుధాలు, సీసీ కెమెరా కంట్రోల్ రూమ్ సైబర్ నేరాలు,ట్రాఫిక్ నిబంధనలు మహిళల రక్షణ,భరోసా,శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల పనితీరు,పోలీసుల బాధ్యతలను ఓపెన్‌హౌస్ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు.పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం(పోలీస్‌ఫ్లాగ్‌డే) వారోత్సవాలను పురస్కరించుకొని,పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎస్సైరాజశేఖర్ ఆధ్వర్యంలో మందమర్రి పోలీస్ స్టేషన్ ఆవరణలో గురువారం' ఓపెన్‌హౌస్' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల(ఫిల్టర్ బెడ్ ఏరియా) విద్యార్థినీ-విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై పోలీసుల విధులను దగ్గర నుంచి ప్రాక్టీగల్ గా తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్సైరాజశేఖర్ మాట్లాడుతూ... శాంతి భద్రతల పరిరక్షణలో అమరులైన పోలీసుల త్యాగాలు,సేవలు భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. చట్టాన్ని గౌరవించడం, ట్రాఫిక్ నియమాలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని విద్యార్థులకు సూచించారు.ఈ సందర్భంగా సైబర్ నేరాల తీరు, మోసగాళ్ల వలలో పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు అలాగే ఫిర్యాదు చేసేందుకు ఉన్న1930 నంబరు గురించి వివరించారు.గంజాయి,ఇతర మాదక ద్రవ్యాల వాడకం వల్ల కలిగే అనర్థాలు, భయంకరమైన పరిణామాలపై హెచ్చరించి,వాటికి దూరంగా ఉండాలని సూచించారు.అలాగే మహిళలు బాలికల రక్షణ కోసం ఏర్పాటు చేసిన భరోసా కేంద్రం సేవలు,షీటీమ్ పనితీరు గురించి, పోలీసు విధులు,ప్రజల రక్షణలో పోలీసుల సేవలు, యాంటీ నార్కోటిక్ డ్రగ్స్ వంటి విభాగాల బాధ్యతలను క్లుప్తంగా తెలిపారు.ఓపెన్‌హౌస్‌లో భాగంగా విద్యార్థులకు పోలీసు వ్యవస్థ పనితీరును, సాంకేతిక పరికరాల ప్రదర్శనను ప్రత్యక్షంగా పరిచయం చేశారు.స్టేషన్‌లో పనిచేసే సిబ్బంది విధులు,బాధితులు ఫిర్యాదు ఇచ్చే విధానం,దానిపై విచారణ జరిగే పద్ధతిని వివరించారు.పోలీసులు వినియోగించే సాంకేతిక పరికరాలైన సీసీ కెమెరాల ప్రాధాన్యం,ఫింగర్ ప్రింట్ డివైస్,ట్రాఫిక్ ఎక్విప్‌మెంట్, ముఖ్యంగా డయల్ 100 విధానం గురించి క్లుప్తంగా వివరించి,కాల్ చేసిన వెంటనే పోలీసులు ఎలా స్పందిస్తారో తెలిపారు.ఆయుధాల వినియోగాన్ని ప్రదర్శించిన అనంతరం విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు పోలీసు అధికారులు సమాధానాలు ఇచ్చి ప్రస్తుత సమాజంలో కీలకంగా మారిన పలు అంశాలపై విద్యార్థులకు పోలీసులు సమగ్ర అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్సై మాజీద్ ఖాన్,మిలింద్ కుమార్,ఇతర పోలీస్ సిబ్బంది,పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ గా మున్సిపల్ ఉద్యోగి..



**మందమర్రి,అక్టోబర్23(సూర్యరేఖ)** స్థానిక పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ వార్డ్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న దొమ్మటి ప్రవీణ్ కుమార్ ఇటీవల వెల్లడైన టీజీపీఎస్సీ గ్రూప్ 1ఫలితాల్లో సత్తాచాటి ప్రొబేషన్ అండ్ ఎక్సైజ్ శాఖలో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్‌గా నియామకమయ్యారు.ఈ సందర్భంగా గురువారం పురపాలక సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది ప్రవీణ్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ...పట్టణ మున్సిపాలిటీలో వార్డు అధికారిగా సేవలందించిన సమయంలో ప్రజలకు అంకితభావంతో పనిచేసిన దొమ్మటి ప్రవీణ్ కుమార్ కు ముందుగా అభినందనలు తెలిపారు.భవిష్యత్తులో మరిన్ని బాధ్యతయుతమైనటువంటి ఉన్నత స్థానాలను సాధించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారి పి.కృష్ణ ప్రసాద్, ఇన్చార్జ్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఈ.వసంత్,సీనియర్ అసిస్టెంట్ ఏ.రాణి,హెల్త్ అసిస్టెంట్ ఎంఏ సమీర్, జూనియర్ అసిస్టెంట్ వినయ్ శామ్యూల్,ఎలక్ట్రిషన్ ఏం.కుమార స్వామి తోటి వార్డు అధికారులు ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఎం.గోపికృష్ణ,సిస్టం మేనేజర్ ఏ.శిరీష్,డాటా ప్రాసెసింగ్ అధికారి బి. శ్యాంబాబు,సిస్టమ్ అసిస్టెంట్ వి.ప్రభాకర్ రెడ్డి,కాసర్ల రాజలింగు,ఎం.ఐ.ఎస్.ఆపరేటర్ ఈ.కుమార్, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చేనేత ఎక్సెన్స్ సెంటర్ నిర్మాణ పనులు పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**



**నారాయణపేట,అక్టోబర్23(సూర్యరేఖ)** నవంబర్ నెలాఖరు నాటికి చేనేత ఎక్స్ లెన్స్ సెంటర్ నిర్మాణ పనులను పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ ఆదేశించారు.జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపుదారి వద్ద గల వృత్తి నైపుణ్య అభివృద్ధి కేంద్రం పక్కన కొనసాగుతున్న చేనేత ఎక్స్ లెన్స్ సెంటర్ నిర్మాణ పనులను గురువారం ఆమె స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్,తో కలిసి పరిశీలించారు. డోర్స్ లైటింగ్, టాయిలెట్ బ్లాక్, సెంటర్ చుట్టూ ప్రహరీ పనులను చూసి మిగిలిన పనులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. సెంటర్ నమూనా మ్యాప్ ను చూశారు.నవంబర్ నెల చివరి వరకు నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు.టెస్కో ఓఎస్ డీ హైదరాబాద్ రతన్ కుమార్,మహబూబ్ నగర్ చేనేతజౌళిశాఖ ఏడితో సెంటర్ పురోగతిపై చర్చించారు.ఎట్టి పరిస్థితుల్లో వచ్చే నెలాఖరు నాటికి భవన నిర్మాణ పనులు పూర్తి కావాలని ఆమె తేల్చిచెప్పారు.కార్యక్రమంలో టిజి ఎంఎస్ ఐడిసి ఈఈ రవీందర్,ఏఈ సాయిమురారి నారాయణపేట చేనేతజౌళిశాఖ ఏడి బాబు ఆర్కిటెక్చర్ఇస్మాయిల్ పాల్గొన్నారు.

## క్రాస్ కట్ గని భూమి సింగరేణి ఆధీనంలోకి బెల్లంపల్లి పట్టణ పరిరక్షణ కమిటీ తరపున ధన్యవాదాలు



**బెల్లంపల్లి,అక్టోబర్23(సూర్యరేఖ)**బెల్లంపల్లి పట్టణంలోని క్రాస్ కట్ గని భూమి కబ్జాకు గురైన విషయమై బెల్లంపల్లి పట్టణ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో గతంలో మందమర్రి సింగరేణి ప్రధాన నిర్వాహక అధికారికి వినతిపత్రం అందజేశారు.ఆ వినతిపై అధికారులు సానుకూలంగా స్పందించి క్రాస్ కట్ గని భూమి మొత్తాన్ని సింగరేణి ఆధీనంలోకి తీసుకుని ఇనుప కంచె,ఇనుప స్తంభాలు ఏర్పాటు చేసి భూమిని రక్షించారు.ఈ సందర్భంగా పట్టణ పరిరక్షణ కమిటీ తరపున ప్రధాన నిర్వాహక అధికారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.అలాగే రేపు సింగరేణి ప్రధాననిర్వాహకాధికారిని కమిటీ సభ్యులు కలిసి చుట్టుపక్కల కబ్జాకు గురైన భూముల విషయమై చర్చించనున్నారు.ఈ కార్యక్రమంలో ఆడెపు రాజమౌళి (భారత కమ్యూనిస్టు పార్టీ పట్టణ కార్యదర్శి),కొంకుల రాజేష్ (భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా సమితి సభ్యులు),గెల్లి జయరాం(మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి),ఎం.డి.అఫ్జల్ (జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు),ఆడెపు మహేష్ (కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి),పసుపులేటి వెంకటేష్ (భారత కమ్యూనిస్టు పార్టీ యూ జిల్లా సహాయ కార్యదర్శి),అమానుల్లా ఖాన్ (తెలుగుదేశం పార్టీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి), అంబాల మచ్చయ్య (తెలుగుదేశం పార్టీ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు) తదితరులు పాల్గొన్నారు.

## మాసబ్ ట్యాంక్ జంక్షన్ పనులు పరిశీలించిన ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి.



**నాంపల్లి,హైద్రాబాద్,అక్టోబర్23(సూర్యరేఖ)** మెహదీపట్నం సర్కిల్ పరిధిలోని మాసబ్ ట్యాంక్ జంక్షన్ పనులను గురువారం ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి పరిశీలించారు.మాసబ్ ట్యాంక్ జంక్షన్ ఆధునీకరణ పనులను క్షేత్రస్థాయిలో పనులను ఆమె పరిశీలించి,పనుల పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగాసందర్భంగా ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ...ట్రాఫిక్ సమస్యలను తప్పించడంతోపాటు పరిసరాలను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు.త్వరగా పనులు పూర్తి చేయాలని సిబ్బందికి ఆమె సూచించారు.

## వి.హనుమంతరావును మర్యాదపూర్వకంగా కలిసిన కెవిపి రామచందర్ రావు



**ఉప్పల్,అక్టోబర్23(సూర్యరేఖ)** దీపావళి పండుగ సందర్భంగా అంబర్ పేట్ లోని మాజీ ఎంపీ.వి.హనుమంతరావు నివాసానికి మాజీ రాజ్యసభ సభ్యులు కెవిపి రామచంద్రరావు గురువారం వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా విహనుమంతరావును కెవిపి రామచంద్రరావు ఘనంగా సత్కరించి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం యోగక్షేమాలను రాజకీయ విషయాలపై అడిగి తెలుసుకున్నారు.వారు గత జ్ఞాపకాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ మాజీ కార్యదర్శి గడ్డం రవికుమార్ పాల్గొన్నారు.

## బెల్లంపల్లి 13వ వార్డులో అభివృద్ధి పనులను పరిశీలించిన బండి ప్రభాకర్ యాదవ్





**బెల్లంపల్లి,అక్టోబర్23 (సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలోని 13వ వార్డు మాజీ కౌన్సిలర్ బండి ప్రభాకర్ యాదవ్ పలు అభివృద్ధి పనులను పరిశీలించారు.కాల్‌టెక్స్ ప్రాంతంలో సంగతి లింగయ్య ఇంటి దగ్గర నుండి రాజయ్య ఇంటి వరకు జరుగుతున్న సిమెంట్ రోడ్డు పనులను పరిశీలించి, అలాగే ప్రభుత్వ ఆసుపత్రి వద్ద కంపౌండ్ గోడ నిర్మాణ పనులను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా కాంట్రాక్టర్లతో మాట్లాడుతూ. నాణ్యతతో కూడిన పనులు చేయాలని సిమెంట్ కంకర,ఇసుక వంటి నిర్మాణ సామగ్రిని లెక్క ప్రకారం వాడి పనుల్లో నాణ్యత లోపం రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి పక్కన ఉన్న గల్లీలో మున్సిపల్ కార్మికులతో కలిసి రోడ్డు ఇరువైపుల చెత్తాచెదారం లేకుండా శుభ్రపరిచే పనులు చేయించారు.ఈ కార్యక్రమంలో సలీం, లింగయ్య,రాజయ్య, కృష్ణమూర్తి, లక్ష్మయ్య,కేశవేణి, శీను తదితరులు పాల్గొన్నారు.బెల్లంపల్లి పట్టణ ప్రజలు బండి ప్రభాకర్ యాదవ్ నాయకత్వాన్ని ప్రశంసిస్తూ మంచిర్యాల జిల్లా అధ్యక్ష పదవి ఆయనకు దక్కాలని ఆకాంక్షించారు.గడ్డం వినోద్ వెంకటస్వామి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలపడాలని,బండి ప్రభాకర్ యాదవ్ నాయకత్వం వర్ధిల్లాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# జిల్లాలో విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడం. విద్యాశాఖతో సమీక్ష సమావేశం

**నారాయణపేట,అక్టోబర్23(సూర్యరేఖ)** నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో గురువారం విద్యాశా ఖతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో అడిషనల్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్,జిల్లా విద్యాఅధికారి గోవిందరాజు పాల్గొన్నారు.జిల్లాలో విద్యా ప్రమాణాలను మెరుగుపరచడం విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడం పాఠశాలల్లో సక్రమమైన శిక్షణా వాతావరణం ఏర్పరచడం లక్ష్యంగా సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నారు. విద్యార్థుల ప్రతిభను వెలికితీయడం ఆత్మవిశ్వాసం పెంపొందించడం లక్ష్యంగా నవంబర్ 14న జిల్లా స్థాయి స్పెల్ బీక్విజ్ పోటీలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. పాఠశాలస్థాయి మండలస్థాయి పోటీలు పూర్తి చేసిన అనంతరం ఉత్తమ విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేయాలని ఆమె సూచించారు. కేడీపీ పరిధిలోని19 పైలట్ పాఠశాలలు జిల్లాలోని 16 పీఎం శ్రీపాఠశాలల్లో ఫైనాన్షియల్ లిటరసీ (ఆర్థిక సాక్షరత) కార్యక్రమం ప్రారంభించనున్నట్లు తెలిపారు.విద్యార్థులు ఆదా ఖర్చునియంత్రణ బ్యాంకింగ్ డిజిటల్ లావాదేవీల ప్రాముఖ్యతను అర్థం చేసుకునేలా అవగాహన కల్పించబడుతుంద న్నారు. విద్యాశాఖ చేపడుతున్న అన్ని కార్యక్రమాల



ను ఒకే వేదికపై సమన్వయ పరచుతూ"చదువుల పండగ" పేరుతో సమగ్ర విద్యా కార్యక్రమాన్ని ప్రారం భించాలని నిర్ణయించారు. ఇందులో స్పెల్ బీ,క్విజ్ పోటీలు రీడింగ్ క్యాంపెయిన్,ఆస్ట్రానమీ క్లబ్‌లు, ఎస్సెస్సీ కార్యాచరణ ప్రణాళిక వంటి పలు కార్యక్రమాలు ఉంటాయని వెల్లడించారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి, నేర్చుకునే తపన మరింత పెరుగుతుందని కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల్లో పఠన నైపుణ్యాన్ని పెంపొందించేందుకు నవంబర్1నుండి అన్నిపాఠ శాలల్లో రీడింగ్ క్యాంపెయిన్ ప్రారంభించను న్నారుని,ఓరల్ రీడింగ్ ఫ్లూయెన్సీపై ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థులు ప్రతిరోజూ చదివే అలవాటు ఏర్పరచుకోవాలన్నారు. కెజీబీవీలు టీజీఎంఎస్ పాఠశాలలు హాస్టళ్లలో ఆస్ట్రానమీ క్లబ్‌లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.విద్యార్థులు ఖగోళ విజ్ఞానంపై ఆసక్తి కనబరచి,పరిశీలనా దృష్టితో అభివృద్ధి చెందేలా ప్రోత్సహించాలన్నారు. విద్యార్థుల వ్యక్తిత్వ వికాసంకోసం లైఫ్ స్కిల్స్ ఆరోగ్య అవగాహన,క్రీడలు,సాంస్కృతిక కార్యక్ర మాలు పఠనోత్సాహం పెంపు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆమె సూచించారు. మండల విద్యా అధికారులు పాఠశాల ప్రధానో పాధ్యాయులు సమన్వయంతో పని చేసి,ప్రతి కార్యక్రమం పురోగతిని క్రమంతప్పకుండ సమీక్షించాలని కలెక్టర్ ఆదేశించారు

# జిల్లాలో విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడం. విద్యాశాతో సమీక్ష సమావేశం.

**నారాయణపేట, అక్టోబర్23(సూర్యరేఖ)** నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో గురువారం విద్యాశాఖతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో అడిషనల్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్,జిల్లా విద్యాఅధికారి గోవిందరాజు పాల్గొన్నారు.జిల్లాలో విద్యా ప్రమాణాలను మెరుగుపరచడం విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడం పాఠశాల ల్లో సక్రమమైన శిక్షణా వాతావరణం ఏర్పరచడం లక్ష్యంగా సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నారు.విద్యార్థుల ప్రతిభను వెలికితీయడం, ఆత్మవిశ్వాసం పెంపొందించడం లక్ష్యంగా నవంబర్ 14న జిల్లా స్థాయి స్పెల్ బీక్విజ్ పోటీలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. పాఠశాలస్థాయి మండలస్థాయి పోటీలు పూర్తి చేసిన అనంతరం ఉత్తమ విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేయాలని ఆమె సూచించారు. కేడీపీ పరిధిలోని19 పైలట్ పాఠశాలలు జిల్లాలోని16 పీఎం శ్రీ పాఠశాలల్లో ఫైనాన్షియల్




లిటర సీ(ఆర్థిక సాక్షరత) కార్యక్రమం ప్రారంభించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఆదా ఖర్చునియంత్రణ,బ్యాంకింగ్ డిజిటల్ లావాదేవీల ప్రాముఖ్యతను అర్థంచేసుకునేలా అవగాహన కల్పించబడుతుందన్నారు.విద్యాశాఖ చేపడుతున్న అన్ని కార్యక్రమాలను ఒకే వేదికపై సమన్వయ పరచుతూ"చదువుల పండగ"పేరుతో సమగ్ర విద్యా కార్యక్రమాన్ని ప్రారంభించాలని నిర్ణయించారు.ఇందులో స్పెల్ బీ,క్విజ్ పోటీలు రీడింగ్ క్యాంపెయిన్,ఆస్ట్రానమీ క్లబ్‌లు, ఎస్సె స్సీ కార్యాచరణ ప్రణాళిక వంటి పలు కార్యక్రమాలు ఉంటాయని వెల్లడించారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి, నేర్చుకునే తపన మరింత పెరుగుతుందని కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల్లో పఠన నైపుణ్యాన్ని పెంపొందించేందుకు నవంబర్1 నుండి అన్నిపాఠశాలల్లో రీడింగ్ క్యాంపెయిన్ ప్రారంభించనున్నారని ఓరల్ రీడింగ్ ఫ్లూయెన్సీ పై ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థులు ప్రతిరోజూ చదివే అలవాటు ఏర్పరచుకోవాలన్నారు. కెజీబీవీలు టీజీఎంఎస్ పాఠశాలలు హాస్టళ్లలో ఆస్ట్రానమీ క్లబ్‌లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.విద్యార్థులు ఖగోళ విజ్ఞానంపై ఆసక్తి కనబరచి,పరిశీలనా దృష్టితో అభివృద్ధి చెందేలా ప్రోత్సహించాలన్నారు. విద్యార్థుల వ్యక్తిత్వ వికాసంకోసం లైఫ్ స్కిల్స్,ఆరోగ్య అవగాహన,క్రీడలు,సాంస్కృతిక కార్యక్రమాలు పఠ నోత్సాహం పెంపు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆమెసూచించారు.మండల విద్యా అధికారులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమన్వయంతో పని చేసి,ప్రతి కార్యక్రమం పురోగతిని క్రమంతప్పకుండ సమీక్షించాలని కలెక్టర్ ఆదేశించారు

# ఉద్యోగి ఆరోగ్యంగా ఉండి సంస్థ అభివృద్ధికి దోహదపడాలి





**ఏరియా జిఎం ఎన్.రాధాకృష్ణా**

**మందమర్రి,అక్టోబర్23(సూర్యరేఖ)** ఉద్యోగి ఆరోగ్యంగా ఉన్నప్పుడే సంస్థ అభివృద్ధికి దోహదం చేసిన వారు అవుతారని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణా అన్నారు. 61వ వార్షిక క్రీడాల్లో భాగంగా గురువారం స్థానిక సింగరేణి పాఠశాల మైదానంలో వర్క్ పీపుల్ స్పోర్ట్స్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఔట్ డోర్ ఫుట్బాల్ ఈవెంట్ ను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా ఏరియ జిఎం ఎన్. రాధాకృష్ణ పర్సనల్ మేనేజర్ శ్యామ్ సుందర్ ఎస్ఈ రాము, ఏరియా బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ సెంట్రల్ కమిటీ మెంబర్ సివి రమణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ... సింగరేణి సంస్థ సి ఎండి బలరాం ఆదేశాల మేరకు సింగరేణి ఉద్యోగులకు ప్రతి ఏటా క్రీడలను నిర్వహించడం జరుగుతుందని,ఈ పోటీలలో పాల్గొన్న క్రీడాకారులు,కళాకారులు కోల్ ఇండియా స్థాయిలో ప్రతి సంవత్సరం ఎన్నో బహుమతులు సాధించి సింగరేణికి పేరు ప్రఖ్యాతలు తీసుకువస్తున్నారని సీనియర్ క్రీడాకారులు సంస్థలు పనిచేస్తున్న యువ ఉద్యోగులను క్రీడల వైపు ప్రోత్సహించాలని అన్నారు.క్రీడలు మానసిక ఉల్లాసానికే కాక శరీర దృఢత్వానికి తోడ్పడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కోల్ ఇండియా ఫుట్బాల్ ప్లేయర్ మంజిత్,పంప్ ఆపరేటర్ కాసిపేట1,ఈ మధ్యకాలంలో అనారోగ్యంతో మరణించగా అతనికి కార్యక్రమ ముఖ్యఅతిథులు, క్రీడాకారులు నివాళులు అర్పించారు.అనంతరం జరిగిన ఈవెంట్ లో కాసిపేట్ -1 శాంతిగని గ్రూప్ విన్నర్ గా,కేకే గ్రూప్ రన్నర్స్ గా నిలిచారు.ఈ కార్యక్రమంలో ఎం.కార్తీక్ (సీనియర్ పి.ఓ,జియం. ఆఫీస్) క్రీడల గౌరవ కార్యదర్శి,వర్క్ పీపుల్ స్పోర్ట్స్ గేమ్స్ స్పోర్ట్స్ కోఆర్డినేటర్ శివకృష్ణ,జనరల్ కెప్టన్ శాఖ శ్రీను,క్రీడాకారులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ లో బి ఆర్ఎస్ అభ్యర్థి విజయం ఖాయం..

**రాష్ట్ర బిఆర్ఎస్ నేత సాయిజన్ శేఖర్**



**ఉప్పల్,అక్టోబర్23 (సూర్యరేఖ)** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా శ్రీనగర్ కాలనీలో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గ కార్పొరేటర్లు, నాయకులతో రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు సాయి జెన్ శేఖర్ విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత వాల్ స్టిక్కర్లను బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయి జెన్ శేఖర్ ప్రతి ఇంటికి తిరుగుతూ అంటించారు.ఈ సందర్భంగా సాయిజన్ శేఖర్ మాట్లాడుతూ...జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి గోపి సునీత గోపీనాథ్ అత్యధిక మెజార్టీతో గెలుపొందుతారని భీమా వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పాలనలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలు విసిగిపోయారని తాము చేస్తున్న ప్రచారానికి విశేష స్పందన లభిస్తుందని ఆయన పేర్కొన్నారు.జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి విజయాన్ని ఎవరు ఆపలేరని వెల్లడించారు.

## జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలన్న పిలుపు...





**బెల్లంపల్లి,అక్టోబర్23(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలో నిరుద్యోగ యువతకు అవకాశాల వేదికగా నిలిచే మెగా ఉద్యోగ మేళా ఈ నెల ఇరవై ఆరు తేదీన నిర్వహించబడనుంది. ఈ సందర్భంలో ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి నిరుద్యోగ యువకులు, యువతులు ఈ మేళాను సద్వినియోగం చేసుకుని తమ ప్రతిభను ప్రదర్శించి ఉద్యోగావకాశాలను సాధించుకోవాలన్న పిలుపు ఇచ్చారు.ఉద్యోగ మేళాకు సంబంధించిన ఉద్యోగ దినపత్రికను సింగరేణి సంస్థ ప్రధాన నిర్వాహక అధికారి బలరాం నాయక్తో కలిసి గడ్డం వినోద్ వెంకటస్వామి ఆవిష్కరించారు.ఈ సందర్భం గా బెల్లంపల్లి నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.సింగరేణి సంస్థతో పాటు నోబెల్ విద్యా సాధికార సమితి సహకారంతో నిర్వహించబడుతున్న ఈ మేళాలో డెబ్బై ఐదు పైగా ప్రముఖ సంస్థలు పాల్గొననున్నట్టు తెలిపారు. నియోజకవర్గ యువత భవిష్యత్తు ప్రకాశవంతంగా మారేలా ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్న పిలుపు నిచ్చారు. బెల్లంపల్లి అభివృద్ధి,యువత ప్రగతి తమకు అత్యంత ప్రాధాన్యమని,అభివృద్ధి ఉపాధి కల్పనలో ఎల్లప్పుడూ ముందుంటానని పేర్కొన్నారు.గడ్డం వినోద్ వెంకటస్వామి నాయకత్వంలో నియోజకవర్గం అభివృద్ధి దిశగా వేగంగా పయనిస్తోందని ప్రజలు ప్రశంసించారు.

## చింతల్ మెట్‌లో డ్రైనేజీ సమస్యకు పరిష్కారం చూపాలి..

**బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు మొహమ్మద్ జహీరుద్దీన్**





**రాజేంద్రనగర్,అక్టోబర్23 (సూర్యరేఖ)** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని సులేమాన్ నగర్ డివిజన్‌లో డ్రైనేజీ సమస్యలకు పరిష్కారం చూపాలని భారత రాష్ట్ర సమితి డివిజన్ అధ్యక్షులు మొహమ్మద్ జహీరుద్దీన్ అన్నారు. గురువారం ఈ మేరకు డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని డీజీఎం ఖాజా జవహర్ అలీని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...స్థానికంగా డ్రైనేజీ సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.దీంతో ప్రజలు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు.ప్రధానంగా చింతల్‌మెట్ లో సమస్య తీవ్రంగా ఉందని వెల్లడించారు.ఈ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డీజీఎంను కలిసి కోరామన్నారు. సమస్యలను విన్న డీజీఎం సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ పార్టీ ఉపాధ్యక్షులు ఆదిరాల రవికుమార్,సంయుక్త కార్యదర్శి ఇబ్రహీం షకీల్, సలీం,మొహమ్మద్ గౌస్,మొహమ్మద్ రిజవాన్ ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గోరక్షణ కోసం శ్రమిస్తున్న సోను సింగ్ పై దాడి హేయం




**కాంగ్రెస్ హయాంలో సనాతన ధర్మంపై పెరిగిన దాడులు..**
**దాడికి తెగబడిన వారిని వెంటనే కఠినంగా శిక్షించాలి..**
**రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి డిమాండ్**

**రాజేంద్రనగర్,అక్టోబర్23(సూర్యరేఖ)**గోరక్షక్ సోను సింగ్ పై దాడి హేయమైన చర్య అని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.గోమాతలను రక్షించేందుకు ఆయన చేస్తున్న కృషిని చూసి ఓర్వలేకే కొంత మంది కుట్రపూరితంగా దాడికి తెగబడ్డారని ఆరోపించారు.దాడిని తీవ్రంగా ఖండిస్తూ నగరంలోని డీజీపీ కార్యాలయం ముట్టడి కార్యక్రమంలో మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్,తో కలిసి రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి బయలుదేరుతున్న తరుణంలో డీజీపీ కార్యాలయం ప్రాంగణంలో గన్ పార్క్ వద్ద అరెస్టు చేశారు.ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...గోరక్ష కార్యకర్తలకు రక్షణ లేకుండా పోవడం చాలా బాధకరమని ఆగ్రహం వ్యక్తం చేశారు.మన దేశంలో గోవును పూజిస్తామని,ఆ గోమాతలను రక్షించుకోవడానికి సనాతన ధర్మాన్ని నమ్ముకున్న లక్షలాది మంది భక్తులు,గోరక్షకులు నిరంతరం ప్రయత్నం చేస్తారని వివరించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన తర్వాత గోవులను తరలించే వారిని కాపాడుతున్నారన్నారు.గోరక్షకులు మీద అనేక హింసలు జరిగాయని,దానికి పరాకాష్ట ఈ సంఘటన అని అభివర్ణించారు.పాతబస్తీ నుంచి వచ్చిన ఇబ్రహీం అనే వ్యక్తి ప్రశాంత్ ను కాల్చి చంపే ప్రయత్నం చేశాడని,గోవులను తరలిస్తున్న సమాచారాన్ని ఇస్తాను రమ్మని ఫోను చేసి సోనూ సింగ్ ను పిలిచి,సోనూ సింగ్ పై కాల్పులు జరిపి పారిపోయిన ఇబ్రహీం బహదూర్ పురాకు చెందిన వ్యక్తిగా తెలుస్తుందని,వెంటనే అదుపులోకి తీసుకోవాలని పోలీసు అధికారులకు తెలిపారు. ప్రభుత్వం ఎటువైపు ఆలోచిస్తుందో అర్థంచేసుకోవాలని వివరించారు.ఈ ఘటనకు సంపూర్ణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వామే వహించాలన్నారు.ఘటనకు పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ ఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ప్రజల సమస్యల పరిష్కారంలో స్థానిక ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ విఫలం

**దమ్ముంటే అభివృద్ధి చేయండి, లేదంటే రాజీనామా చేయండి..**
**అభివృద్ధి చేతగాక ప్రజలను మభ్యపెట్టొద్దు..**
**మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు సూరెడ్డి వినయ్ రెడ్డి**

**రాజేంద్రనగర్,అక్టోబర్23(సూర్యరేఖ)** మైలార్ దేవ్ పల్లి డివిజన్ లో సమస్యల పరిష్కారంలో స్థానిక ఎమ్మెల్యే పూర్తిగా వైఫల్యం చెందారని మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు సూరెడ్డి వినయ్ రెడ్డి అన్నారు.గురువారం ఈ మేరకు ఆయన మాట్లాడుతూ...డివిజన్‌లో ప్రజలు అనేక సంవత్సరాలుగా సమస్యలను ఎదుర్కొంటున్నారని వివరిచారు.రోడ్లు,డ్రైనేజ్ సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రత్యేకంగా గగనపహాడ్ ప్రాంతంలో 2007 నుంచి కొత్త రోడ్లు లేవని,ప్యాచ్ వర్కులు కూడా జరగడం లేదన్నారు.వాగ్దానాలు మాత్రమే చేస్తున్నారని,పనులు జరగడం లేదన్నారు.స్థానిక ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ ఇప్పటికి నాలుగోసారి రాజేంద్రనగర్ ఎమ్మెల్యేగా ఉన్నా,సాధారణ ప్రజల కోసం ఒక్క రూపాయి విలువైన పనీ చేయలేదన్నారు.ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల్లో ఏ ఒక్క హామీని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నెరవేర్చలేదన్నారు.నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేయటం చేతగాక ఎమ్మెల్యే ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు.కాంగ్రెస్ పార్టీ హామీలు నమ్మి ప్రజలు ఓటు వేశారని,ఇప్పుడు ప్రజలకు ప్రభుత్వంపై నమ్మకం పోయిందన్నారు.




స్థానిక ఎమ్మెల్యే పాలనలో రాజేంద్రనగర్ సర్కిల్ ప్రగతి కుంటుపడిందన్నారు.తన సన్నిహితులు వ్యాపార వర్గం కోసం మాత్రమే పని చేస్తూ,పేద ప్రజల సమస్యలపై దృష్టే పెట్టడం లేదన్నారు. గగనపహాడ్ ఇండస్ట్రీయల్ రూట్లకు కొత్త రోడ్లు వేస్తూ ఉంటే,గ్రామ రోడ్లు మాత్రం దుస్థితిలో ఉన్నాయన్నారు. గోతులు మురుగునీటితో నిండిపోయి,నిర్వాహణ లేకుండా ఉన్నాయన్నారు. ఎమ్మెల్యేకు పదవికి కాలం చెల్లిందని,ప్రజలు అన్ని గమనిస్తున్నారని వెల్లడించారు.

# బీఆర్ఎస్ తోనే అభివృద్ధి సాధ్యం

**పార్టీ మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ**

**మణికొండ,అక్టోబర్23(సూర్యరేఖ)** ప్రజలు బీఆర్ఎస్ పాలననే తిరిగి కోరుకుంటున్నారని పార్టీ మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ అన్నారు.భారత రాష్ట్ర సమితి పార్టీ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల అభ్యర్థి మాగంటి సునీతా గోపినాథ్ గెలుపు షేక్‌పేట్ డివిజన్ బూత్ 24 లో స్థానిక నాయకులు జిషాన్,రమేష్ యాదవ్,సన్నీ అజయ్ వెంకట్ రెడ్డి,సంపత్ మణికొండ మున్సిపాలిటీ యూత్ ప్రెసిడెంట్ సంగం శ్రీకాంత్ భానుచందర్ శివ తిరుపతి బిందు ముషీరాబాద్ నుంచి రాజేష్ శ్రీకాంత్ ఆనంద్ బూత్ నంబర్ 25 లో స్థానిక నాయకులు మల్లికార్జున్ రవికుమార్ నర్సింహ ఫయాజ్ అంజి,మణికొండ నాయకులు గుట్టమీద నరేందర్ హరిపు మాల్యాద్రి నాయుడు యాలాల కిరణ్,ఎం.బాబురావు,బూత్ నంబర్ 26 లో స్థానికులు వసంత్ స్వప్న,వాసవి,మణికొండ అధికార ప్రతినిధులు బొమ్ము ఉపేందర్‌నాథ్ రెడ్డి,షేక్ ఆరీఫ్ మొహమ్మద్,సుమ ధర్మపురి,దేవి ప్రియా ప్రభు,జ్యోతి,బూత్ నంబర్ 29 లో స్థానికులు వెంకటేశ్ రాములు కృష్ణా యాదగిరి సీనియర్ నాయకులు అందె లక్ష్మణ్ రావు గోరుకంటి విఠల్,గడ్డ మీది శ్రీనివాస్ వెంకటేశ్ తిరుపతి,బూత్ నంబర్ 30 లో ఆర్.పరమేశ్వర్ జె.అశోక్ కుమార్ వెంకటయ్య పి.రవీందర్ ఎస్.మూర్తి ఎస్.యాదగిరి బొడ్డు శ్రీధర్ తదితరులు పాల్గొని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రజలు స్థానికంగా బీఆర్ఎస్ పాలనను కోరుకుంటున్నారని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర వ్యతిరేకంగా ఉన్నారన్నారు.



జూబ్లీహిల్స్ ఎన్నికలో బీఆర్ ఎస్ గెలుపుకు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన గాయం శ్రీధర్ రెడ్డి



**ఉప్పల్,అక్టోబర్23 (సూర్యరేఖ)**రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హబ్సిగూడ రెడ్డి సంఘం అధ్యక్షులు గాయం శ్రీధర్ రెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సాధారంగా గాయం శ్రీధర్ రెడ్డిని పలకరించి రాజకీయ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. హబ్సిగూడ రెడ్డి సంక్షేమ సంఘం అభివృద్ధి కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు.తనను గుర్తుపట్టి సాదరంగా పలకరించడం పట్ల గాయం శ్రీధర్ రెడ్డి ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు.గతంలో హబ్సిగూడ శివాలయం చేర్మన్ గా చేసిన సేవా కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి అడిగి తెలుసుకోవడం విశేషం.

## చెరువులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్..



**రామాయంపేట,అక్టోబర్23 (సూర్యరేఖ)** రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని మల్లె చెరువు,పాండ చెరువు,మరియు కొత్త చెరువులను గురువారం ప్రత్యక్షంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సందర్శించి పరిశీలించారు.చెరువుల పరిరక్షణ,నీటి నిల్వ సామర్థ్యం మరియు పరిసర ప్రాంతాల భూ వినియోగం పట్ల ఆయన సమగ్రంగా సమాచారం సేకరించారు.భారీ వర్షాలకు తెగిపోయిన చెరువు కట్టలను త్వరలో వాటికి నిధులు కేటాయించి మరమ్మతు పనులు చేపడతామన్నారు.అందులో భాగంగా చెరువుల పరిధిలో గల శిఖం భూములను బఫర్ జోన్,ఎఫ్టిఎల్ కింద ఉన్న భూభాగాలను గుర్తించాలని అధికారులను ఆదేశించారు. ఎఫ్టిఎల్ పరిధిలోని భూములను గుర్తించి మండల రెవెన్యూ అధికారులు స్పష్టమైన రికార్డులు రూపొందించాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...చెరువుల శిఖం ప్రాంతాలు ప్రభుత్వం ఆస్తులు.వాటిపై ఎవరైనా అక్రమంగా ఆక్రమణలు చేసిన్నట్లయితే వారిపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.చెరువుల పరిధిలో నిర్మాణాలు లేదా మురుగు నీటి ప్రవాహం లాంటి సమస్యలు ఎదురవకుండా నిరోధించాలన్నారు.ఆయన వెంట మండల తహసిల్దార్ రజనీకుమారి రెవెన్యూశాఖ అధికారులు సర్వేయర్లు పాల్గొన్నారు.


## గోరక్షకుడిపై కాల్పులు జరిపిన వారిని ఎన్ కౌంటర్ చెయ్యాలి...సతీష్ బిడ్ల



**నాంపల్లి,హైద్రాబాద్,అక్టోబర్23(సూర్యరేఖ)** హైదరాబాద్ శివారు ప్రాంతం పోచారంలో పశువుల అక్రమ రవాణా విషయంలో గోరక్షకుడు సోనుసింగ్ అలియాస్ ప్రశాంత్పై మహ్మద్ ఇబ్రహీం ఖురేషి అనే వ్యక్తి కాల్పులు జరిపిన ఘటనను భారతీయ జనతా పార్టీ అనుబంధ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మోర్చ మాజీ అధికార ప్రతినిధి సతీష్ బిడ్ల ఖండించారు. గోరక్షకుడు సోనుసింగ్ పరామర్శించి,డాక్టర్ తో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలన్నారు.ఈ సందర్భంగా సతీష్ బిడ్ల మాట్లాడుతూ...పశువుల అక్రమ రవాణా విషయంలో ఉన్న కక్షతో ఇబ్రహీం ఈ దాడికి పాల్పడ్డాడని న్యాయంగా పశువుల అక్రమ రవాణా అడ్డుకుంటే ఇంతటి దారుణమా అని ప్రశ్నించారు.గతంలో బీఆర్ఎస్,ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలు మజ్లీస్ పార్టీకి కొమ్ముకాస్తున్నాయని,మజ్లీస్ పార్టీ అండతోనే దారుణానికి ఒడికట్టాడని అన్నారు.ఇలాంటి వారిని ఎన్ కౌంటర్ చెయ్యాలని సతీష్ బిడ్ల ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

# ఎమ్మెల్యే రోహిత్ రావు సహకారంతో.. కెసిఆర్ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తాం..

**కాలనీ ఆదర్శవంతమైన కాలనీగా తీర్చిదిద్దుతాం..**
**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చౌదరి సుప్రభాత్ రావు..**



**రామాయంపేట,అక్టోబర్23(సూర్యరేఖ)** మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సహకారంతో పట్టణంలో కెసిఆర్ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయడం జరుగుతుందని ఆదర్శవంతమైన కాలనీగా తీర్చిదిద్దుతామని అధికార కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చౌదరి సుప్రభాత్ రావు తెలిపారు. గురువారం కాలనీలో కొత్త కార్యవర్గం ఏర్పడిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నిరుపేదలు నివాసముండే కేసీఆర్ కాలనీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శవంత కాలనీగా మార్చేందుకు కృషి చేస్తామని అన్నారు.ఎమ్మెల్యే రోహిత్ రావు సహకారంతో కాలనీలో అన్ని రకాల మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు చేపడతామని వారం రోజుల్లో సిసి రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.ప్రజలు పరిసరాల పరిశుభ్రతను కాపాడుతూ,కాలనీ శుభ్రతలో భాగస్వామ్యులు కావాలని,చోరీల నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

**కేసీఆర్ కాలనీ నూతన కార్యవర్గం ఎన్నిక..**

ఈ సందర్భంగా కేసీఆర్ కాలనీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా డి.జి.శ్రీనివాస శర్మ, గౌరవ అధ్యక్షులుగా బాలమణి,ప్రధాన కార్యదర్శిగా దిడ్డి మల్లేశం కోశాధికారిగా దేవుని శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా రుద్రోజి స్వామి కుద్భోద్దిన్ నమండ్ల రమేష్ సంయుక్త కార్యదర్శులుగా సాదుల యాదగిరి తుజాల శ్రీనివాస్ గౌడ్,చిర్ర సత్యనారాయణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సలహాదారులుగా బసన్నపల్లి మల్లేష్ యాదవ్, ఊడెం దేవరాజు పటేరి రాము,కర్రే నరేందర్, కార్యవర్గ సభ్యులుగా తుడుం పెంటయ్య,బల్ల యాదగిరి మెక్కొండ యాదగిరి గూగుల రాజేష్ ఎన్నికయ్యారు.అదే విధంగా యూత్ కమిటీలో దేవుని ప్రకాష్ అధ్యక్షుడిగా అరుణ్,సాయిమణి, ఉన్న తేజ దస్తగిరి భానుచందర్ ఉపాధ్యక్షులుగా, సచిన్ సాగర్ ప్రధాన కార్యదర్శిగా ఓంకార్, కోశాధికారిగా రుతిక్ అఫ్రోజ్ ఖాన్,అజయ్ సాయి కృష్ణ జి.రాహుల్ సంయుక్త కార్యదర్శులుగా ఎన్నికయ్యారు.మహిళ కమిటీలో బండి మంజుల అధ్యక్షురాలిగా పుట్టి లక్ష్మి కళావతి,కవిత ఉపాధ్యక్షులుగా పుట్టి యాదగిరి ప్రధాన కార్యదర్శిగా దిడ్డి సబిత, కోశాధికారిగా మర్కు సునీత,సహాయ కార్యదర్శిగా ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కెసిఆర్ కాలనీ అధ్యక్షుడు జి.శ్రీనివాస శర్మ మాట్లాడుతూ... తనపై విశ్వాసం ఉంచి అధ్యక్షుడిగా ఎన్నిక చేసినందుకు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా ప్రతినిధులు అధికారులు సహకారంతో కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ సమావేశంలో కాలనీ ప్రజలు, మహిళలు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి



కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులు కల్పిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి అనిల్ ప్రకాష్, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**కరీంనగర్ :** రైతులు ధాన్యాన్ని ప్రభుత్వం ఆధ్వర్యంలోని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. గురువారం రామడుగు మండలం వెదిర రైతు వేదిక ప్రాంగణంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ- టీ సెర్ప్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్.. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ. ప్రభుత్వం వరి ధాన్యం క్వింటాలుకు ఏ గ్రేడ్ రకం రూ.2389, సాధారణ రకం ధాన్యానికి రూ.2369 అందిస్తుందని..రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు. ప్రభుత్వం మద్దతు ధరతో పాటు సన్న రకాలకు అదనంగా క్వింటాకు రూ.500 బోనస్ అందిస్తుందని పేర్కొ న్నారు. రైతులు తమ పంటను తక్కువ ధరకు వ్యాపారులకు అమ్ముకొని నష్టపోవద్దన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు, ప్యాడి క్లీనర్లు, టార్పాలిన్లు, గన్ని సంచులు తదితర వసతులు కల్పించాలని నిర్వాహకులను ఆదేశించారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అన్ని వసతులు కల్పిస్తుందన్నారు. సన్న రకం వడ్లు పండించే రైతులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అదనంగా 500 ను బోనస్ గా ఇస్తుందన్నారు.రైతులకు ఇబ్బంది లేకుండా

# విద్యార్థి దశలో క్రమశిక్షణ చాలా ముఖ్యం

**సైబర్ నేరాల పట్ల మీరు మీ కుటుంబ సభ్యులు అప్రమత్తంగా ఉండాలి**



**సిద్దిపేట :** గుర్తుతెలియని అపరిచితుల వ్యక్తులు యొక్క మాటలు నమ్మి మోసపోవద్దు గురుకృప జూనియర్ కాలేజ్ విద్యార్థిని విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి వన్ టౌన్ ఎస్ఐ జమీరుద్దీన్ అవగాహన కల్పించారు. ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో, షీ టీమ్స్, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, మరియు అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుందిమహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాధ్యత. చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు, ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని మరియు సామాజిక రుగ్మతల గురించి సెల్ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిది సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉంది దానికి అలవాటు పడి బానిసలు కావద్దు విద్యార్థి దశ చాలా కీలక కష్టపడే తత్వం కష్టపడి చదువుకోవడం చాలా ముఖ్యమని మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మరియు అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షీటీమ్ నెంబర్ 8712667434 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. మరియు నూతన చట్టాల గురించి నూతన చట్టాలలో మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగిందని అవగాహన కల్పించిన.వన్ టౌన్ ఎస్ఐ జమీరుద్దీన్, సిద్దిపేట షీటీమ్ ఏఎస్ఐ కిషన్, మహిళ కానిస్టేబుళ్లు రజని, మమత, కానిస్టేబుళ్లు ప్రవీణ్, లక్ష్మీనారాయణ, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ ఏఎస్ఐ ఓదేలు.ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపల్ కృష్ణమూర్తి శర్మ మరియు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫ్లాగ్ డే వారోత్సవాల సందర్భంగా మెదక్ పట్టణంలో భారీ క్యాండిల్ ర్యాలీ...



**మెదక్,అక్టోబర్23(సూర్యరేఖ):** ప్రస్తుత తెలంగాణ ప్రశాంత వాతావరణం శాంతి భద్రతలు ఇవన్నీ ఒకప్పటి పోలీసు అమరవీరుల త్యాగ ఫలితమే అని మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్.మహేందర్ అన్నారు.ఫ్లాగ్ డే వారోత్సవాలను పురస్కరించుకొని గురువారం సాయంత్రం 6.30 గంటలకు మెదక్ పట్టణంలో జిల్లా పోలీసు అధికారులు,సిబ్బంది,పట్టణ యువత సమన్వయంతో ఘనంగా క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీ మెదక్ టౌన్ పోలీస్ స్టేషన్ నుండి ప్రారంభమై రాందాస్ చౌరస్తా వరకు కొనసాగింది.ప్రతి ఒక్క పోలీసు సిబ్బంది చేతిలో క్యాండిల్ పట్టుకొని అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు ఎస్పీ ఎస్.మహేందర్ ముఖ్య అతిథిగా హాజరై ర్యాలీని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పోలీసు వ్యవస్థ పటిష్టంగా ఉన్నందువల్లే శాంతిభద్రతలు అదుపులో ఉన్నాయన్నారు.ర్యాలీ మొత్తం జోహార్ జోహార్ అమరవీరులకీ అంటూ నినాదాలతో సాగి రాందాస్ చౌరస్తా వద్ద ముగిసింది.ఈ కార్యక్ర మంలో మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్,ఏఆర్ డీఎస్పీ రంగా నాయక్,టౌన్ ఇన్స్పెక్టర్ మహేష్, మెదక్ రూరల్ సీఐ జార్జ్,ఆర్ఐ శైలేందర్ ఎస్సైలు సత్యనారాయణ మల్లికార్జున్,పెద్ద సంఖ్యలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇన్ సర్వీస్ టీచర్లును టెట్ మినహాయించాలి

**పిఆర్టీయూ టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ**

**జగిత్యాల :** విద్య హక్కు చట్టంలోని సెక్షన్ 23 (2) ను సవరించి ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని పిఆర్టీయూ టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనంద్ రావు, యాల్ల అమర్నాథ్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా లోని పెగడపెల్లి మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బతికేపల్లి లో ఈ నెలలో పదవి విరమణ పొందుతున్న గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అల్లాడి భారతి సన్మాన మహోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరై వారు మాట్లాడుతూ విద్య హక్కు చట్టం అమలు కాకముందు 2010 కు ముందు నియామకమైన ఉపాధ్యా యులకు టెట్ నుంచి మినహాయింపు ఇచ్చే విధంగా కేంద్ర ప్రభుత్వం విద్య హక్కు చట్టాన్ని సవరించాలని వారు కోరారు. ఈ సందర్భంగా భారతి సేవలను కొనియా డారు. అనంతరం భారతిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల వి ద్యాధికారి సులోచన, పెగడపెల్లి ప్రధానోపాధ్యాయులు లలిత పాఠశాల ఇన్చార్జి ప్రధా నోపాధ్యాయులు నాగరాణి, పిఆర్టీయూ టిఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మునీందర్, శ్రీధర్, పంచాయతి రాజ్ ఉపాధ్యాయ మాస పత్రిక సంపాదక వర్గ సభ్యులు అబ్దుల్ జమీల్, రమేష్, నరేష్, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటనలో నిందితునికి 10 సం. జైలు శిక్ష

**ఫస్ట్ క్లాస్ అడిషనల్ డిస్టిక్ సెక్షన్ జడ్జీ నారాయణ కీలక తీర్పు**

**జగిత్యాల :** వరకట్న వేధింపులతో వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటనలో నిందితునికి 10 సంవత్సరాల జైలు శిక్ష తోపాటు రూపాయలు 10 వేలు జరిమాన విధిస్తూ గురువారం జగిత్యాల ఫస్ట్ క్లాస్ అడిషనల్ డిస్టిక్ సెక్షన్ జడ్జీ నారాయణ కీలక తీర్పును వెలువరించారు.కేసు వివర్లోనికి వెళ్తే జిల్లాలోని బీరపూర్ మండలంలోని మంగేళ గ్రామానికి చెందిన లహరి అలియస్ ప్రియాంక ను సారంగాపూర్ మండలంలోని కోనాపూర్ గ్రామానికి చెందిన కొమురోజు రాజేందర్ తో వివాహం జరిగింది. వివాహ సమయంలో 4 లక్షల రూపాయల నగదు, బంగారం, ఇచ్చి వివాహం చేశారు. వివాహం ఆనంతరం కొంతకాలానికి రాజేందర్ అదనపు వరకట్నం కోసం లహరిని శారీరక, మానసికంగా వేదించ సాగాడు.ఈ విషయం గురించి పలు మార్లు పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీలు జరిగినప్పటికీ, రాజేందర్ లో ఎలాంటి మార్పు రాకపోగా లహరి ని మరింత వేధించడం మొదలుపెట్టాడు.ఈ యొక్క వేధింపులు భరించలేక, లహరి అలియస్ ప్రియాంక తన జీవితం పై నిరాశతో, 22 సెప్టెంబర్ 2019 రోజున రాత్రి 10 గంటల సమయంలో జగిత్యాల పట్టణంలోని తాను ఉంటున్న అద్దె ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకోగా ఆసుపత్రికి తరలించే మార్గమధ్యలో చనిపోయింది.కాగామృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి నినిదితుడు అయిన కొమురాజు రాజేంధర్ (33) ను అరెస్టు చేసి కోర్టులో ప్రవేశ పెట్టగా సాక్షులను విచారించిన తరువాత నిందితుని పై నేరం రుజువు కావడం తో అతనికి 10 సంవత్సరాల జైలు శిక్ష, రూపాయలు 10 వేలు జరిమాన విధిస్తూ ఫస్ట్ క్లాస్ అడిషనల్ డిస్టిక్ సెక్షన్ జడ్జీ నారాయణ గురువారం కీలక తీర్పును వెలువరించారు.ఈ కేసులో నిందితుకి శిక్ష పడటంలో కృషి చేసిన అడిషనల్ పీ.పీ మల్లేశం ,అప్పటి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్స్ డీఎస్పీలు ఎం.వెంకట రమణ, పీ.వెంకట రమణ ,అప్పటి ఎస్.ఐ అల్తాఫ్ ఖాన్,సీఎంఎస్ ఎస్.ఐ శ్రీకాంత్, కోర్టు కానిస్టేబుల్ మహేందర్,సీఎంఎస్ కానిస్టేబుల్ రాజు నాయక్,కిరణ్ కుమార్ లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

## వివిధ పోలీస్ స్టేషన్లలో విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం

**కోరుట్ల :** జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లాలోని కోరుట్ల,కథలాపూర్, ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్లలో పోలీస్ అమరవీరుల సంస్మరణలో (పోలీస్ ఫ్లాగ్ డే) భాగంగా విద్యార్థిని విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కోరుట్ల ఎస్సై చిరంజీవి పోలీస్ శాఖ ప్రజలకు అందిస్తున్న సేవలపై, పోలీస్ శాఖ పనితీరు, వైర్లెస్ సెట్ ద్వారా మాట్లాడే విధానం, పోలీసు లాకప్,ఎఫ్ఐఆర్ రిజిస్ట్రేషన్ విధానం, సీసీ కెమెరాల పనితీరు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ చేసే విధానం, డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల జరిగే నష్టాలు, డయల్ 100 సేవలు, రిసెప్షనిస్ట్ పనితీరు, 24 గంటలకు ప్రజలకు అందుబాటులో ఉండే డిపార్ట్మెంట్ పోలీస్ డిపార్ట్మెంట్ అని, పాత నేరస్తులను గుర్తు పట్టడానికి ఫింగర్ ప్రింట్ ద్వారా గుర్తించడం లాంటి వివిధ అంశాలపై ,పోలీసు ఆయుధాల పనితీరు, సంఘ విద్రోహ శక్తుల చేతిలో చనిపోయిన పోలీస్ అమరవీరుల గురించి, భరోసా సెంటర్, షి టీమ్ పోలీసులు, ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం విద్యార్థులకు అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు..విద్యార్థులు విద్యతో సమాజంలో జరుగుతున్న పరిణామాల పై అవగహన పెంచుకోవాలన్నారు.విద్యార్థులు తప్పనిసరిగా పోలీస్ స్టేషన్ అంటే ఏమిటి, అది ప్రజలకు శాంతి భద్రతల విషయంలో ఏ విధంగా ఉపయోగపడుతుంది, దాని పని విధానం ఏవిధంగా ఉంటుందో తెలుసుకోవాల్సిన అవసరం ఉందని పోలీస్ అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ పోలీస్ స్టేషన్ లో కోరుట్ల చిరంజీవి, తోపాటు కథలాపూర్, ఇబ్రహీంపట్నం ఎస్సైలుపోలీస్ సిబ్బంది,విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



# బాక్సాఫీస్ సెన్సేషన్‌గా ప్రదీప్.. వరుసగా మూడో సెంచరీతో రికార్డు

కాస్త నెగెటివ్ టాక్ వచ్చిందంటే సినిమా బండి ముందుకెళ్లడం కష్టమే! కానీ ప్రదీప్ రంగనాథన్  మాత్రం మిక్స్‌డ్ టాక్‌నే ఇంజనుగా మార్చుకుని రయ్యిమని బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతున్నాడు. అతడు ప్రధాన పాత్రలో నటించిన డ్యూడ్ సినిమా  ఐదు రోజుల్లోనే సెంచరీ కొట్టేసింది. బ్లాక్‌బస్టర్ దివాళీ సీజన్ అంటూ రూ.100 కోట్ల పోస్టర్‌ను మైత్రీ మూవీ మేకర్స్ సోషల్ మీడియాలో రిలీజ్ చేసింది. మూడు సినిమాలకు వరుస సెంచరీ సాధించిన హ్యాట్రిక్ హీరోగా ప్రదీప్ చరిత్ర సృష్టించాడు. డ్యూడ్ సినిమాలో మమిత బైజు హీరోయిన్‌గా నటించగా శరత్‌కుమార్ కీలక పాత్ర పోషించాడు. సినిమా ప్రదీప్ రంగనాథన్.. ఎల్‌కేజీ సినిమాకు డైలాగ్స్ రాశాడు. కోమలి సినిమాతో దర్శకుడిగా మారాడు. ఇందులో అతిథి పాత్రలోనూ మెరిశాడు. లవ్ టుడే మూవీతో హీరోగా ఎంట్రీ ఇచ్చాడు. స్వీయదర్శకత్వం వహించిన ఈ సినిమా వంద కోట్లపైనే వసూళ్లు రాబట్టింది. రెండో సినిమా డ్రాగన్ సైతం సెంచరీ దాటేసి ఏకంగా రూ.150 కోట్ల కలెక్షన్స్ కొల్లగొట్టింది. ముచ్చటగా మూడో సినిమా కూడా సెంచరీ దాటేసింది. మరి డ్యూడ్ ఇంకా ఎన్ని రికార్డులు తిరగరాస్తుందో చూడాలి!



# ఇంటి పేరు మార్చిన హన్సిక


సెలబ్రిటీల సోషల్ మీడియా అకౌంట్లు ఇప్పుడు వారి పర్సనల్ డైరీలు లాగా మారిపోయాయి. చిన్న చేంజ్ కూడా పెద్ద వార్తలకు దారితీస్తుంది. అలాంటి సందర్భంలో స్టార్ హీరోయిన్ హన్సిక మోత్వాని చేసిన పని ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. కొంతకాలంగా మ్యారేజ్ లైఫ్‌లో ఇబ్బందులు వచ్చాయనే రూమర్స్ వినిపిస్తున్న సమయంలో, హన్సిక తన ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్‌లో చిన్న మార్పు చేసింది. చాలా మంది దీన్ని విడాకుల రూమర్స్‌తో లింక్ చేశారు. హన్సిక ఈ స్పెల్లింగ్ మార్పు సడెన్ నిర్ణయం కాదని, దీని వెనుక తల్లి మోనా మోత్వాని ఉన్నారని తెలుస్తుంది. తల్లికి న్యూమరాలజీపై విశ్వాసం కలిగివుండటం, ఫ్యూచర్‌కు పాజిటివ్ ఎనర్జీ తెచ్చేలా పేరు మార్చే ఆలోచన చేసినట్టు హన్సిక వివరించింది. తల్లీకూతుళ్ల మధ్య పెద్ద చర్చలు, గొడవలు కూడా జరిగాయని, చివరికి తల్లి చెప్పిన మేరకు ఈ మార్పుకు ఓకే చెప్పానని హన్సిక పేర్కొంది. ఇకపై తనను ఇదే స్పెల్లింగ్‌తో పిలవాలని కోరిన హన్సిక.. మిగతాది నా పర్సనల్ లైఫ్ అంటూ సరదాగా ముగించింది. ఇక హన్సిక, బిజినెస్ మ్యాన్ సోహైల్ ఖతురియాతో 2022 డిసెంబర్‌లో జైపూర్‌లో గ్రాండ్ గా వివాహం చేసుకున్నారు. వారి లవ్ స్టోరీని "లవ్, షాదీ అండ్ డ్రామా" పేరుతో డాక్యు-సిరీస్‌గా కూడా రిలీజ్ చేశారు. అయితే, 2025 నుండి జంట మధ్య గొడవలు జరిగాయని రూమర్స్ మొదలయ్యాయి. హన్సిక తన పెళ్లి ఫోటోలన్నీ ఇన్‌స్టాగ్రామ్ నుండి డిలీట్/ఆర్కైవ్ చేయడం, భర్త సోహైల్ ఇన్‌స్టాగ్రామ్ ప్రొఫైల్‌ను ప్రైవేట్‌లోకి మార్చడం, వారిద్దరూ పండుగల సమయంలో వేర్వేరుగా కనిపించడం ఈ రూమర్స్‌ను మరింత బలపరచింది. వారి విడాకులపై ఇప్పటి వరకు ఎలాంటి క్లారిటీ లేదు. ఇక హన్సిక తన కెరీర్‌ను చైల్డ్ ఆర్టిస్ట్‌గా ప్రారంభించింది. "షక లక బూమ్ బూమ్ సీరియల్", "కోయి మిల్ గయా" వంటి సినిమాలతో ప్రారంభించారు.



# పక్కా మాస్ బీట్‌తో 'సూపర్ డూపర్' సాంగ్

'మాస్ జాతర' చిత్రం నుండి ఇప్పటికే విడుదలైన 'తు మేరా లవర్', 'ఓలే ఓలే', 'హుడియో హుడియో' పాటలు శ్రోతలను విశేషంగా ఆకట్టుకొని, సామాజిక మాధ్యమాల్లో ఉర్రూత లూగించాయి. తాజాగా చిత్ర బృందం నాలుగో గీతంగా ఉత్సాహభరితమైన మాస్ పాట 'సూపర్ డూపర్'ను విడుదల చేసింది. రవితేజ మాస్‌కి, శ్రీలీల ఎనర్జీకి తగ్గట్టుగా స్వరపరిచిన ఈ ట్యూన్ అందరినీ కట్టిపడేస్తోంది. 'ఈ చిత్రాన్ని, ఆల్బమ్‌ని మరింతగా ప్రేక్షకుల్లోకి తీసుకెళ్లేలా ఈ 'సూపర్ డూపర్' గీతముంది. రెండు ఉత్సాహభరితమైన పాటలు, ఓ మంచి మెలోడీతో ఇప్పటికే 'మాస్ జాతర' ఆల్బమ్ ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. మునుపటి మాస్ మహారాజా రవితేజను గుర్తుచేసేలా, ఆయనకు మాత్రమే సాధ్యమయ్యే స్వాగ్ ఇందులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. శ్రీలీల తన అద్భుతమైన నృత్య ప్రదర్శనతో మరోసారి తెరపై వెలుగులు వెదజల్లారు. ఈ గీతాన్ని సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియో తనదైన శైలిలో అద్భుతంగా స్వరపరిచారు. భీమ్స్ సిసిరోలియోతో కలిసి రోహిణి సోరట్ ఆలపించడం ఈ పాటకు మరింత హుషారుని తీసుకొని వచ్చింది. గీత రచయిత సురేష్ గంగుల అందరూ పాడుకునేలా ఉల్లాసభరితమైన సాహిత్యాన్ని అందించి ఆకట్టుకున్నారు' అని చిత్ర యూనిట్ తెలిపింది. తెలుగులో ఎన్నో విజయవంతమైన చిత్రాలకు రచయితగా పనిచేసిన భాను భోగవరపు ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్న ఈ చిత్రం ఈనెల 31న విడుదల కానుంది.

# 'టాక్సిక్' షూటింగ్‌కు బ్రేక్




గత కొద్ది కాలంగా హీరోలు నిర్మాతలుగా, దర్శకులుగా రాణిస్తున్నారు. తమ సినిమాలను తామే తెరకెక్కించుకుంటూ రిస్క్ తీసుకుంటున్నారు. ముందుగా డైరెక్టర్లు ఫిక్స్ చేసుకున్నప్పటికీ షూటింగ్ దశలో ఉన్నప్పుడు పలు మనస్పర్థలు తలెత్తడంతో ఆ ప్రాజెక్ట్ నుంచి తప్పుకుంటున్నారు. దీంతో షూటింగ్‌లు ఆగిపోతున్నాయి. తాజాగా, యష్ హీరోగా చేస్తున్న 'టాక్సిక్' సినిమా విషయంలోనూ ఇలాంటి సమస్యలే తలెత్తినట్లు సమాచారం. దీంతో షూటింగ్ మధ్యలోనే ఆపేసినట్లు టాక్. ఈ సినిమాను తెరకెక్కిస్తున్న గీతూ మోహన్ దాస్ 'టాక్సిక్' నుంచి తప్పుకున్నట్లు టాక్. ఇప్పటివరకు ఆమె తీసిన ఫుటేజ్ చూసి యష్ నిరాశ పడినట్లు తెలుస్తోంది. అది నచ్చకపోవడంతో రిషూట్స్ చేస్తున్నారట. అయినా యష్ సంతృప్తి చెందక పోవడంతో పాటు షూట్ డిలే చేస్తున్నాడట. దీంతో ఇదంతా నచ్చక గీతూ తప్పుకోగా.. యష్ మెగా ఫోన్ పట్టబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. మిగిలిన సినిమాను తెరకెక్కించే పనిలో పడ్డారట. ఇందులో నిజమెంత అనేది తెలియనప్పటికీ యష్ రిస్క్ తీసుకోబోతున్నాడా? హిట్ అందుకుంటాడా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇక హీరో విశాల్ సైతం ఇలాగే చేస్తున్నాడు. 'మకుటం' తెరకెక్కిస్తున్న దర్శకుడు రవి అరసుతో మనస్పర్థలు తలెత్తడంతో ఆయన ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నాడు. ఇక మిగిలిన సినిమా విశాల్ దర్శకత్వంలో రాబోతుంది. ఇక ఆయనను ఫాలో అవుతూ యష్ కూడా 'టాక్సిక్' విషయంలో రిస్క్ తీసుకోబోతున్నాడు.

# ప్రభాస్ ఫ్యాన్స్‌కు సర్‌ప్రైజ్ న్యూస్.. ఫౌజీలో కన్నడ భామ



గ్లోబల్ స్టార్ యాక్టర్ ప్రభాస్ నటిస్తోన్న ప్రాజెక్టుల్లో ఒకటి 'ఫౌజీ ఒకటి. హను రాఘవపూడి  డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రంలో ఇమాన్వీ ప్రభాస్‌కు జోడీగా నటిస్తోంది. ప్రభాస్ బర్త్ డే సందర్భంగా ఫౌజీ ఫస్ట్ లుక్ విడుదల చేయగా నెట్టింట వైరల్ అవుతోంది. కాగా ఈ చిత్రానికి సంబంధించిన ఆసక్తికర వార్త తెరపైకి వచ్చింది. శాండల్ వుడ్ భామ, సింగర్ చైత్ర జే అచర్ ఈ మూవీలో కీలక పాత్రలో నటిస్తోంది. పీరియాడిక్ యాక్షన్ రొమాంటిక్ డ్రామాలో నటిస్తున్నట్టు షేర్ చేసింది చైత్ర జే అచర్. సప్త సాగరదాచె ఎల్లో, 3 బీహెచ్‌కే సినిమాల్లో నటించింది. హనురాఘవపూడి అద్భుతమైన క్రియేషన్ ఫౌజీ అని చెప్పింది చైత్ర జే అచర్. ఈ బ్యూటీ సర్‌ప్రైజ్ అప్‌డేట్ షేర్ చేసి ప్రభాస్ అభిమానుల్లో జోష్ నింపుతోంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని 2026 ఆగస్టులో విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. మిథున్ చక్రవర్తి, అనుపమ్ ఖేర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తున్నారు. ప్రభాస్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. మారుతి డైరెక్షన్‌లో రాజాసాబ్ చేస్తున్నాడు. దీంతోపాటు సలార్ 2, కల్కి 2, స్పిరిట్ చిత్రాలు ట్రాక్‌పై ఉన్నాయి.

Ediited Printed & Published Mekkonda Premraj  on behalf MPR publications and Printed  RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,